www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 155 | శనివారం 27, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







# రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన

2లో



- నిరంకుశ ప్రభుత్వాలకు తావులేదు
- గత పదేళ్లలో రాజ్యాంగ విలువలకు తిలోదకాలు
- ప్రస్తుత ప్రజాపాలనలో ప్రజలకు చేరువగా ప్రభుత్వం
- పథకాల అమలు..హామీలు నెరవేర్చే క్రమంలో నిర్ణయాలు
- టిపిపిఎస్సీ ప్రక్షాళనతో నిరుద్యోగులకు మంచి రోజులు
- గణతంత్ర వేడుకల్లో గవర్నర్ కీలక వ్యాఖ్యలు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రజా ప్రభుత్వంలో వాటిని నిర్మించుకుంటున్నాం.



## గవర్నర్ పక్షపాత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు: కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

గవర్నర్ వ్యవహరిస్తున్న పక్షపాత వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం కొట్లాడిన దాసోజు శ్రవణ్, ఎరుకల సామాజిక వర్గానికి చెందిన సత్యనారాయణను గత ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తే.. రాజకీయపరమైన సంబంధాలు ఉన్నాయని చెప్పి వారి అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని విమర్శించారు. కానీ ఇప్పుడు ఒక పార్టీ అధ్యక్షులుగా ఉన్న కోదండరాంను ఎలా ఆమోదిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి లెటర్ రాగానే ఆగమేఘాల మీద ఎలా సంతకం చేశారో గవర్నర్ చెప్పాలని డిమాండ్ చేశారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న శ్రవణ్, సామాజిక ఉద్యమంలో పాల్గొన్న సత్యనారాయణకు రాజకీయ నేపథ్యం అడ్డంకి అయితే ఎన్నికల్లో పోటీచేసిన కోదండరాంను ఏరకంగా ఆమోదించారో ప్రజలకు గవర్నర్ వివరించాలన్నారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చే జీతంతో గవర్నర్ పనిచేస్తున్నారని, రాజ్‌భవన్ నడుస్తున్నదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు.

## కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ప్రారంభమైంది. ఎర్రవెల్లిలోని ఫాంహౌస్‌లో జరుగుతున్న సమావేశంలో రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. రాజ్యసభ, లోక్‌సభలో పార్టీ పార్లమెంటరీ నేతలు కే కేశవరావు, నామా నాగేశ్వరరావుతో పాటు రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31న ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 9 వరకు కొనసాగుతాయి. వచ్చే లోక్‌సభల ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నది. 31న బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతుండగా.. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతారు.



## చిరంజీవికి మంత్రి కోమటిరెడ్డి అభినందనలు

వార్త 2లో

## కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తుపై సీబీఐ కీలక వ్యాఖ్యలు..




హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తుపై సీబీఐ అధికారులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. కౌంటర్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలోని అక్రమాలపై దర్యాప్తుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఆదేశిస్తే దర్యాప్తు చేస్తామని అధికారులు పేర్కొన్నారు. దర్యాప్తునకు అవసరమైన వనరులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలన్నారు. అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, ఆరుగురు ఇన్స్‌పెక్టర్లు, 4గురు ఎస్ఐలతో పాటు సిబ్బంది కావాలన్నారు. సీబీఐ అధికారుల కౌంటర్‌ను పరిశీలించిన న్యాయస్థానం ఫిబ్రవరి 2న మరోసారి విచారణ చేస్తామని పేర్కొంటూ తదుపరి విచారణ ఆరోజుకు వాయిదా వేసింది.



## బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ గవర్నర్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

వార్త 2లో

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సెక్రెటరీ అనితా రామచంద్రన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులుగా పాల్వాయి రజనీకుమారి, అనితారాజేంద్రతో మహేందర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. రెండురోజుల కిందట టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కొత్తగా చైర్మన్ నియమితులైన మహేందర్‌రెడ్డి ఆ పదవిలో 11 నెలల పాటు కొనసాగనున్నారు.



## బెటాలియన్ సమస్యలను పరిష్కరిస్తా

వార్త 8లో



## చాలా సంతోషంగా ఉంది...

### రేవంత్ ప్రభుత్వంపై జానారెడ్డి ప్రశంసలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రేవంత్ రెడ్డి సర్కార్ నెలరోజుల పాలను విజయవంతంగా పూర్తి చేసుకుని ముందుకు సాగుతోంది. ఈనెలరోజుల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలులోకి తీసుకువచ్చింది. అలాగే మిగిలిన ఐదు గ్యారెంటీలను వీలైనంత త్వరగా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇదిలా ఉండగా... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెల రోజుల పాలనపై కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. నెలరోజుల పాలన చూస్తుంటే.. సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం.. ప్రజా పాలన ఒరవడితో ముందుకు వెళుతోందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల మధ్యన ఉందన్న భావన కల్పిస్తుందన్నారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని.. మేధావులు, ప్రజాసంఘాల, పార్టీల సలహాలు.. సూచనలు తీసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. రేవంత్ ప్రభుత్వం.. గత పరిస్థితులను వివరిస్తూ, సమస్యలు అధిగమించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు రాత్రింబవళ్ళు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు.



## వెంకయ్య, చిరులకు అభినందనలు

ఫోన్ చేసి అభినందించిన కిషన్ రెడ్డి

వార్త 2లో

# చిరంజీవికి మంత్రి కోమటిరెడ్డి అభినందనలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైన మెగాస్టార్ చిరంజీవికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునాదిరాళ్లు నుంచి ప్రారంభమైన చిరంజీవి ప్రస్థానం రేపటి 'విశ్వంభర' వరకు కొనసాగుతున్న సినీ ప్రస్థానం అని కొనియాడారు. రక్తదానం, నేత్రదానంతో కోట్లాది మంది గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. చిరంజీవికి తెలంగాణ ప్రభుత్వం తరపున మరోసారి శుభాకాంక్షలు తెలుపుతున్నానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో.. సినిమాల్లో.. ఇలా రెండు వేర్వేరు రంగాల్లో ఎలాంటి నేపథ్యమూ లేకుండా అతి సామాన్యులుగా ప్రస్థానాన్ని ప్రారంభించి, తమ స్వయంకృషితో, అద్భుత ప్రతిభతో అత్యున్నత స్థానాలకు ఎదిగిన ఇద్దరు అసామాన్యులైన తెలుగు తేజాలను పద్మవిభూషణ్ పురస్కారం వరించింది! వారిలో ఒకరు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కాగా.. మరొకరు తెలుగు చిత్రపరిశ్రమలో మెగాస్టార్‌గా వెలుగొందుతున్న చిరంజీవి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని.. 2024కుగాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం గురువారం రాత్రి ప్రకటించింది.

# బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీల భర్తీ

### గవర్నర్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలపై మాజీ మంత్రి హరీష్‌రావు మరోసారి ఫైర్ అయ్యారు. ఎక్స్ వేదికగా ఇరు పార్టీలపై విరుచుకుపడ్డారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం వ్యవహారంపై స్పందిస్తూ.. కాంగ్రెస్, బీజేపీల రహస్యమైత్రి మరోసారి బయటపడిందన్నారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో రెండు పార్టీల మధ్య ఉన్న అవగాహన బట్టబయలు అయిందన్నారు. బీజేపీ ఎజెండాకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీకి మేలు చేసే విధంగా గవర్నర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్నారనే కారణంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా నియమించడానికి ఈ గవర్నర్ నిరాకరించా రన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడినే సిఫారసు చేస్తే గవర్నర్ ఆమోదించారన్నారు. ఇది ద్వంద్వ నీతి కాదా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా గవర్నర్ వ్యవహరించడం కాదా ? గతంలో కూడా క్రీడా, సాంస్కృతిక , విద్యా సామాజిక , సేవ రంగాల్లో కృషి చేసిన వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా సిఫారసు చేసింది. అప్పుడు కూడా గవర్నర్ రాజకీయ కారణాలతో వాటిని ఆమోదించలేదు. మరి ఇప్పుడు ఎందుకు ఆమోదించారని అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ రెండు పార్టీలు ఒక్కటై బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కాలని చూస్తున్నాయన్నారు. ఈ కుట్రలో గవర్నర్ స్వయంగా భాగస్వామి కావడం అత్యంత దురదృష్టకరమన్నారు. న్యాయ సూత్రాలు, రాజ్యాంగ సాంప్రదాయాలు అన్ని పార్టీలకు ఒకే రకంగా ఉండాలని.. కానీ బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు తేడా చూపిస్తున్నారని హరీష్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# వెంకయ్య, చిరులకు అభినందనలు

## ఫోన్ చేసి అభినందించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, మెగాస్టార్ చిరంజీవిలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పద్మ అవార్డుకు ఎంపికైన తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయాల్లో.. సినిమాల్లో.. ఇలా రెండు వేర్వేరు రంగాల్లో ఎలాంటి నేపథ్యమూ లేకుండా అతి సామాన్యులుగా ప్రస్థానాన్ని ప్రారంభించి, తమ స్వయంకృషితో, అద్భుత ప్రతిభతో అత్యున్నత స్థానాలకు ఎదిగిన ఇద్దరు అసామాన్యులైన తెలుగు తేజాలను పద్మవిభూషణ్ పురస్కారం వరించింది! వారిలో ఒకరు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కాగా.. మరొకరు తెలుగు చిత్రపరిశ్రమలో మెగాస్టార్‌గా వెలుగొందుతున్న చిరంజీవి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని.. 2024కుగాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం గురువారం రాత్రి ప్రకటించింది. విద్య, వైద్యం, సాహిత్యం, కళలు, సామాజిక సేవ.. ఇలా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన 132 మంది ప్రముఖులకు ఈ పురస్కారాలను కేంద్రం పద్మ పురస్కారాలను ప్రకటించింది. మొత్తం 132 మందిలో ఐదుగురిని పద్మవిభూషణ్.. 17 మందినిపద్మభూషణ్, 110 మందిని పద్మశ్రీ పురస్కారాలు వరించాయి. బిహార్‌కు చెందిన శాంతిదేవి పాసవాన్, శివన్ పాసవాన్ ద్వయానికి కళల విభాగంలో ఒకటి.. కేరళకు చెందిన అశ్వతి తిరునల్ గౌరి, లక్ష్మి బాయి తంపురట్టి ద్వయానికి సాహిత్యం, విద్య కేటగిరీలో ఒకటి చొప్పున పద్మశ్రీ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. మొత్తమ్మీద ఈ జాబితాలో 30 మంది మహిళలు ఉన్నారు.

# శిఖర స్కూల్లో ఘనంగా. గంతంత్ర దినోత్సవ వేడుకలు...

మేడ్చల్, అక్షిత బ్యూరో :

జాతీయ జెండాను ఆవిష్కరించిన సీనియర్ పాత్రికేయులు ఏంఇవి ప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపల్ హేమలత..గణతంత్ర దినోత్సవ వేడుకలు..భౌరంపేటలోని శిఖర స్కూల్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ పాత్రికేయులు, లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత ఏంఇవి ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ హేమలత ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. స్వాతంత్ర్య సమర యోధులు వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా. ప్రసాద్ రెడ్డి మట్లాడుతూ.74 ఏళ్లలో రాజ్యాంగ ప్రసాదించిన హక్కులను వినియోగించుకోవాలని అన్నారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేడ్కర్ స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం లాంటి సూత్రాలను చెప్పారు. ప్రిన్సిపల్ హేమలత మట్లాడుతూ.. భారతదేశానికి 1947లో బ్రిటిష్‌వారి నుండి స్వాతంత్ర్యం లభించిందని 1950 జనవరి 26 నుంచి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. దీంతో భారత్ ఒక సార్వభౌమ అధికారం కలిగిన గణతంత్ర దేశంగా గుర్తింపు పొందిందని చెప్పారు.



# రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన

### నిరంకుశ ప్రభుత్వాలకు తావులేదు

### గత పదేళ్లలో రాజ్యాంగ విలువలకు తిలోదకాలు

### ప్రస్తుత ప్రజాపాలనలో ప్రజలకు చేరువగా ప్రభుత్వం

### పథకాల అమలు..హామీలు నెరవేర్చే క్రమంలో నిర్ణయాలు

### టిపిపిఎస్సీ ప్రక్షాళనతో నిరుద్యోగులకు మంచి రోజులు

### గణతంత్ర వేడుకల్లో గవర్నర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :





గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రజా ప్రభుత్వంలో వాటిని నిర్మించుకుంటున్నాం. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు లభించాలనే లక్ష్యంతో పని చేస్తోందని' తమిళి సై సౌందర రాజన్ సందేశం ఇచ్చారు. గత పదేళ్లలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. గవర్నర్ తమిళి సై సౌందర రాజన్, అప్పటి సీఎం కేసీఆర్ మధ్య పడలేదు. ఈ విషయాన్ని తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన వేడుకల్లో ఆమె జెండా ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరించిన సమయంలో ప్రజల తీర్పుల ద్వారా అధికారాన్ని నియంత్రించే శక్తి రాజ్యాంగం ఇచ్చింది. రాజ్యాంగ స్ఫూర్తితో, రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ రాష్ట్రంలో పాలన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరినప్పుడు, ఆ పాలనకు చరమగీతం పాడే అవకాశం ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు. గత 10 ఏళ్లలో పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, నియంతృత్వ ధోరణితో వ్యవహరించారు. అది సహించని తెలంగాణ సమాజం ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమ తీర్పు ద్వారా బుద్ధి చెప్పింది. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. అహంకారం, నియంతృత్వం చెల్లదని ఈ తీర్పుతో స్పష్టమైంది. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా కార్యాచరణ ప్రారంభమైంది. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారింది. వ్యవస్థలు గాడి తప్పియి. అన్నింటినీ సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ప్రభుత్వ ప్రాధాన్యం. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యతని గవర్నర్ అన్నారు. గత పదేళ్ల పాలకుల వైఫల్యంతో యువతకు ఉపాధి, ఉద్యోగాల విషయంలో నిర్లక్ష్యం జరిగింది. యువత విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. టీఎస్పీఎస్సీ ప్రక్షాళన పక్రియ జరుగుతోంది. పక్రియ పూర్తి కాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ పక్రియ ప్రారంభం అవుతుంది. ఈ విషయంలో యువత ఎలాంటి అనుమానాలు, అపోహలకు గురికావద్దు. రైతుల విషయంలో తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. వరంగల్ డిక్లరేషన్ అమలుకు కార్యచరణతోపాటు, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకాన్ని సంపూర్ణంగా అమలు చేయడానికి కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే చిన్న సన్నకారు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగింది. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఏనాడు సామాన్యు లకు అందుబాటులో లేదు. కష్టమొస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి మొన్నటి వరకు ఉండేది. పేదల కన్నీళ్లు తుడిచే నాథుడు లేని పాలన గతంలో చూశాం. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలనలో ఉంది. ప్రజా సమస్యలు ఆలకించేందుకు మంత్రులు అందుబాటులో ఉన్నారు. సచివాలయంలోకి సామాన్యుడు వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణమైన పాలన మొదలైంది. ప్రజల హక్కులను, స్వేచ్ఛను గౌరవించే పాలన తెలంగాణ రాష్ట్రంలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజా పాలన అడుగులు వేస్తోంది అని' తన గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ప్రసంగించారు. బిన్న జాతులు, మతాలు, కులాల సమాహారంగా ఉన్న దేశంలో అందరినీ ఐక్యం చేసి, భారతజాతిగా నిలబెట్టిన ఘనత మన రాజ్యాంగానికి దక్కుతుంది. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఒక లిఖిత రాజ్యాంగం రాసుకుని 74 ఏళ్లు దిగ్విజయంగా ఆ రాజ్యాంగ మార్గదర్శకత్వంలో దేశం ముందుకు సాగడం నిజంగా ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం అన్నారు. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్య, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ఎప్పుడూ ప్రజాస్వామ్యానికి శోభనివ్వవు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ స్పృహతో పని మొదలు పెట్టింది. సమాజంలోని అన్నీ వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో పని చేస్తోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన క్షణం నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైంది. ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలులోకి వచ్చిన విషయం మీకు తెలుసు. దీనిలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఇప్పటి వరకు 11 కోట్ల పైబడి మహిళా సోదరీ మణులు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం ఎంతో సంతోషకరం. మిగిలిన గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి ప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గత పాలకుల నిర్వాకంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారినా, వ్యవస్థలు గాడి తప్పినా అన్నింటినీ సంస్కరించుకుంటూ, సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం. తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించేలా రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టుదలతో ముందుకు సాగుతోందన్నారు. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యత. అందుకే డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజల నుండి పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించాం.ఈ కార్యక్రమంలో 1,25,84,383 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వీటిలో ఐదు గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు కాగా, ఇతర అభ్యర్థనలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను ప్రస్తుతం శాఖల వారిగా క్రోడీకరించి, కంప్యూటరీకరించి వాటి పరిష్కారానికి కార్యచరణ ప్రణాళిక రూపొందుతోందన్నారు. పెట్టుబడుల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని బృందం దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరు కావడం, గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.40,232 కోట్ల మేర పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకోవడం తెలంగాణ పురోగమనానికి సంకేతం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, వారి బృందాన్ని అభినందిస్తున్నాను. ఈ ప్రయత్నం రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి... తద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరిస్తుందని విశ్వసిస్తున్నాను. మహాత్మ జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో ప్రతి మంగళ, శుక్రవారాలు ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలు వినేందుకు మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. సచివాలయంలో సామాన్యుడు సైతం వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాలు, గిజనులు, మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా పాలన అడుగులు వేస్తోంది. ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడా పాలన సాగాలని, అభివృద్ధిలో తెలంగాణ అత్యున్నత శిఖరాలకు చేరాలని... సంక్షేమంతో ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని మనసారా కోరుకుంటున్నాను. అంటూ అంబేద్కర్ చెప్పిన కొటేషన్‌తో తన ప్రసంగాన్ని గవర్నర్ ముగించారు. పరేడ్ గ్రౌండ్స్‌లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బైక్ ర్యాలీ

అక్షిత, చిట్యాల



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ%శీ% అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో చిట్యాల పట్టణ కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను కాలరాసే మోడీ ప్రభుత్వం, ప్రజాస్వామ్య వ్యవస్థ ను అవహేళన చేసిందని అన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్మి, అదానీ, అంబానీలకు బీజేపీ పెద్ద పీటవేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్యలు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా, జిల్లా నాయకులు అరూరి శ్రీను, సిపిఎం మండల నాయకులు శీలా రాజయ్య, మెట్టు నర్సింహా, సీఐటీయూ జిల్లా నాయకులు చింతపల్లి బయ్యన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెర్కు పెద్దులు, మెట్టు పరమేష్, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, వివిధ ప్రజా సంఘాల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, గుడిసె లక్ష్మీనారాయణ, నకిరేకంటి రాములు, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు పాల్గొన్నారు..

# మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చేర్యాల,జనవరి 26 అక్షిత ప్రతినిధి:



75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని చేర్యాల మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్ అలీ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ సెక్రెటరీ జాతీయ జెండా ఎగురవేయగా, చేర్యాల పోలీస్ కార్యాలయంలో సిఐ సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రాజేంద్ర కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అదేవిధంగా ఆప్కారి, విద్యుత్, ఐసిడిఎస్, ఐకెపి, ఎస్ టి ఓ, విద్యాశాఖ, తదితర కార్యాలయాల్లో ఆయా శాఖల సంబంధించిన అధికారులు మువ్వన్నెల జెండా పతాకాన్ని ఎగరవేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలతోపాటు వివిధ పార్టీ కార్యాలయాల్లో, ఆయా కుల సంఘాల లో కూడా ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, వియంసి మార్కెట్ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వరూప రాణి, వైస్ చైర్మన్ రాజీవ్ రెడ్డి, ఎస్సై దామోదర్,ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, మరియు ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా బొప్పని యాదయ్య, ఏషమల్ల నాగయ్య ఎన్నిక:





అక్షిత, చిట్యాల

టీఎస్ యుటిఎఫ్ చిట్యాల మండల నూతన అధ్యక్షుడిగా బొప్పనీ యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏషమల్ల నాగయ్య లు ఎన్నికయ్యారు. శుక్రవారం చిట్యాలలో నిర్వహించిన ఆ సంఘం మండల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రంగా రామలింగయ్య, వీసం స్వరూపారాణి, కోశాధికారిగా కుర్రే శ్రీనివాసు, మహాసభల ప్రతినిధులుగా దాసరి శ్రీరాములు, ఎన్ శ్రీధర్, అష్రఫ్ అలీ తోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు..

## ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు అందుకున్న జాల సత్యనారాయణ



నకిరేకల్ అక్షిత ప్రతినిధి చిట్యాల మండలం, వట్టిమార్తి గ్రామానికి చెందిన జాల సత్యనారాయణ రామన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రాజీవ్ ఆరోగ్య శ్రీ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెడంగే చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్, పలువురు ప్రముఖులు సత్యనారాయణ అభినందించారు.

# గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ ప్రకటించడం పట్ల హర్షం...!

## -నివాసానికి వెళ్లి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా....!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

దేశ వ్యాప్తంగా మొత్తం 34 మంది పద్మ, పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది..ఇందులో భాగంగా జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు కేంద్రప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం పట్ల జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం గడ్డం సమ్మయ్య నివాసానికి స్వయంగా వెళ్లి అభినందనలు తెలిపారు..ఈ సందర్భంగా



ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మూడు దశబ్దా లుగా చిందు యాక్షగానాన్ని మొత్తం ప్రజలకు ఆనందం కలిగించేలా..అదే విధంగా రామాయణం భారత ఇతియాసం లాంటిని చెప్పడంలో.. నీతిని భోదించడంలో చాలా కష్టపడ్డాడు. .పేదరికంలో పుట్టిన సమ్మయ్య తన సర్వస్వంను కలకే అంకితం చేసాడు..తెలంగాణ ఉద్యమంలో కూడా అతడు చాలాసార్లు ఇదే గాణం చేసి ఉద్యమంలో పాల్గొన్నడం జరిగిందన్నారు..10సంవత్సరాల్లో గత ప్రభుత్వం సహాయ సహకారాలు అందిచడం జరిగింది..ప్రస్తుతం ప్రభుత్వం కూడా సహకారం అందించాలన్నారు..తప్పకుండా రాబోయే రోజుల్లో పార్టీ తరుపున సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. .అంతరించి పోతున్న కళలను కాపాడటమే లక్ష్యంగా జీవిస్తున్న కళాకారులకు కేంద్రం పద్మశ్రీ ప్రకటించడం అందులో జనగామ ప్రాంతానికి చెందిన గడ్డం సమ్మయ్య ఉండటంపై చాలా సంతోషంగా ఉందన్నారు..ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు..

# 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న టి పి సి సి జనరల్ సెక్రెటరీ జెరిపెట్ జైపాల్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని చందా నగర్ డివిజన్ పరిధి గంగారాం కాలనీ లో 75వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ జనరల్ సెక్రెటరీ జెరిపెట్ జైపాల్ పాల్గొన్నారు. దేశంకు శాంతి యూత పోరాట పద్దతిలో స్వేచ్చా వాయువులు అందించిన కాంగ్రెస్ పార్టీ సేవా భావంతో కూడిన రాజకీయాలు చేస్తుంది అని ఆ పార్టీలో నేను ఉన్నందుకు గర్విస్తున్నానుఅని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నా ప్రతీ ఒక్కరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.





75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వేడుకకు హజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

# జెండా ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి: రవీంద్ర శర్మ



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా కోర్టులో రిపబ్లిక్ దేను పురస్కరించుకొని జండా ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ ,పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీ విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సివిల్ జడ్జి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఏజిపి రామ్ గోపాల్, పి పి బిక్షపతి, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మంచాల రవీందర్ సీనియర్, న్యాయవాదులు ప్రసాద్ రావు, శ్రీరామ్ శ్రీనివాస్, రవీందర్ రరెడ్డి,,గరాజు శర్మ, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను అవమానం పరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ మహబూబాబాద్ జిల్లాతొర్రూరు పట్టణ కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ లో గత బీయారెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణం 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో జాతీయ జెండాను కమిటీ నిర్వాహకులు ఎగురవేస్తుండగా అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.జాతీయ జెండా గద్దె పైకి ఎక్కి జెండాను పీకేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులుఎమ్మెల్యే యశస్విని రెడ్డి జెండాను ఎగిరేయకుండా



బయారెస్ పార్టీ నాయకులతో కలిసి మీరు ఎలా ఎగరవేస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఘర్షణఘటన స్థలానికి చేరుకున్న సిఐ సత్యనారాయణ ఇరువర్గాలను నచ్చజెప్పి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయునితో జండా ఆవిష్కరణ చేయించిన పోలీసులు

# స్వేచ్ఛను అనుభవిద్దాం.. బాధ్యతలు నిర్వర్తిద్దాం

## గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను నేటి తరానికి తెలియజేద్దాం

## బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**అక్షిత, తిరుమలగిరి (సాగర్)**





తిరుమలగిరి సాగర్ మండలం కేంద్రంలోని పరిధిలోని తిరుమలగిరి గ్రామ పంచాయతీ పరిధిలో 75 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేసి అనంతరం జాతీయ గీతాలాపన చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి....ఈ సందర్భంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభసందర్భంగా జరుపుకునే గణతంత్ర దినోత్సవం రాజ్యాంగం కల్పించిన హక్కులను, పౌరహక్కులను వినియోగించుకుంటూ ప్రాథమిక విధులను సైతం బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ఎందరో మహానీయులు చేసిన త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రూపొందించిన భారత రాజ్యాంగం జనవరి 26, 1950 అమలులోకి వచ్చిన నాటి నుంచి మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. రాజ్యాంగాన్ని రచించిన మహనీయులను ఎప్పటికీ స్మరించుకోవాలని బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారు అన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి అజరామరం అని కొనియాడారు. అదేవిధంగా భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను క్రింది స్థాయి ప్రజల వరకు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత తెలియని కొందరు ఇదొక సెలవు, సరదాగా సినిమాలు, షికార్లు, షాపింగ్‌లతోనూ కాలక్షేపం చేస్తున్నారని వివరించారు. దేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసి సమిధలైన గొప్ప వ్యక్తుల గురించి ఎవరూ చెప్పటం లేదన్నారు. దేశ స్వాతంత్ర్యం మీద నేటి యువతకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత జాతి నిర్మాణ సమర యోధుల జీవిత విశేషాలను యువతకు తెలియ జేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తిరుమలగిరి సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి, మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కృష్ణ,ప్రిన్సిపాల్,నితిన్ తదితరులు పాల్గొన్నారు....

# 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో డీసీసీ ప్రధానకార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



**చిన్నకోడూరు, జనవరి 25,అక్షిత న్యూస్:**

మండల కేంద్రమైన చిన్నకోడూరు లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి మీసం నాగరాజు యాదవ్, ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురావేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం,అల్లీపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మీసం రాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు వాసరి అజయ్,నాయకులు కోరిమి రాజు, పోషయ్య, ఇరుమల్ల ఎల్లయ్య,పన్యాల వెంకట్ రెడ్డి, గణేష్,ప్రసాద్,మహేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్రం అందరికీ సమాన ఫలాలు అందించాలి కార్పొరేటర్ బస్వరాజు కుమాౖర

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా 22వ డివిజన్లోని పలు కాలనీలో జెండా ఆవిష్కరించి. జెండా పండుగను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ ముఖ్య కార్యకర్తలు సీనియర్ నాయకులుతదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు....

## మినీ స్టేడియం, ధర్మకంచలో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య......

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

75 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రగతి పై సందేశాన్ని వివరించిన కలెక్టర్ సి. హెచ్ శివలింగయ్య .... వేడుకలకు హాజరైన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గిరబోయిన భాగ్య లక్ష్మి, శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డిసిపి సీతారాం, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్‌డిఓలు మురళికృష్ణ, రామ్మూర్తి, జెడ్పీ సిఇఓ అనిల్‌కుమార్, కలెక్టరేట్ ఎఓ రవిందర్, డిఆర్‌డిఓ మొగులప్ప, సిపిఓ ఇస్మాయిల్, జిల్లా పౌరసరఫరాల అధికారి రోజారాణి, జిల్లా విద్యాశాఖాధికారి కె. రాము, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదతరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం...

వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ ను కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి, జిల్లా కలెక్టర్ సి .హెచ్. శివలింగయ్య , డిసిపి, అదనపు కలెక్టర్ల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందించారు.

సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థుల అందరికి పార్టీసిపేషన్ సర్టిఫికెట్ లను...ప్రత్యేకంగా

అంగన్వాడీ పిల్లలకు 15 మందికి వాటర్ బాటిల్ బహుకరణ చేసారు.

మైత్రేయ కళాక్షేత్రం కూచిపూడి విద్యార్థులను కలెక్టర్ శాలువా తో సత్కరించారు

ఈ వేడుకలకు హాజరైన స్వాతంత్ర సమర యోధులు లింగాల ఘనపురం మండలం, కళ్లెం గ్రామం కు చెందిన బహదూర్



సింగ్ ను శాలువా తో జిల్లా కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య సత్కరించారు.

పోలీస్, డి ఎం %ഡ% హెచ్ ఓ, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ , హార్టికల్చర్, ఐసిడిఎస్, పాడి పరిశ్రమాభివృద్ధి/ సహకార సంస్థ, చేనేత / పాడి పరిశ్రమాభివృద్ధి /సహకార సంస్థ, పౌర సరఫరా శాఖ, వ్యవసాయ శాఖ , అటవీ శాఖ, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ, మత్స్య శాఖ,విద్య శాఖ, ప్రజాపాలన (స్పెషల్ ), జిల్లా పర్యాటక శాఖ, పశు వైద్య%ഡ% పేదరిక నిర్మూలన శాఖ, మెప్మా, ప్రొహిబిషేన్ %ഡ% ఎక్సైజ్ శాఖ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్ గార్లు తిలకించారు

స్టాల్స్ ని తిలకించిన అనంతరం దివ్యాలుంగులకు సధరన్ సర్టిఫికెట్ లను అందించారు.

ఈ సందర్భంగా చేనేత , టెక్స్టైల్స్ శాఖ వారు జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

శాలువాతో సత్కరించారు. జనగామ బస్ డిపోకు కేటాయించిన నూతన బస్సును అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేష్ కుమార్, డిసిపి సీతారాం తో కలిసి జిల్లా కలెక్టర్ శివలింయ్య ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో డిపోమేనేజనర్ జోష్ను, తదితరులు పాల్గొన్నారు.



# తాసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అక్షిత న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**చిన్నకోడూరు జనవరి 26 అక్షిత న్యూస్**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతరం శుక్రవారం, మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అక్షిత క్యాలెండర్ ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియాతో సమానంగా అక్షిత దినపత్రిక ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారు, అక్షిత దినపత్రిక ప్రజలకు ప్రజల పక్షాన ఉంటుందన్నారు అక్షిత పత్రిక ప్రజల్లోకి మరింత ముందుకు దూసుకుపోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో చిన్నకోడూర్ అక్షిత మండల రిపోర్ట్ ఆరుట్ల వంశీధర్ రెడ్డి, కొండపాక రిపోర్టర్ వంశీకృష్ణారెడ్డి, చిన్నకోడూరు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ పోతరాజు శంకర్, తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల వాసికి పద్మశ్రీ అవార్డు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వ పద్మ శ్రీ అవార్డులను ప్రకటించింది. అయితే మొత్తం 6 మందికి పద్మ శ్రీ అవార్డులను ప్రకటించగా 6 మందిలో యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు దక్కింది.కేంద్ర ప్రభుత్వం గురువారం రాత్రి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది.రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కూరెళ్ల తన స్వంత ఇంటిని గ్రంథాలయంగా మలచి రెండు లక్షల పుస్తకాలతో గ్రంథాలయంను ఏర్పాటు చేశాడు.తన పెన్షన్ డబ్బులతో గ్రంథాలయంను నిర్వహిస్తున్నాడు.అనేక రచనలు చేసిన ఆయన అభినవ పోతన, మధురకవిగా పేరొందారు.2019లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక మహాకవి దాశరథి పురస్కారంను, 2018 న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి విశిష్ట పురస్కారంను పొందారు. మన్‌కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసలు అందుకున్నారు.



# మహనీయుల ఆశయాలను నెరవేర్చాలి...! తహసిల్దార్ విశాలాక్షి...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు , అన్ని గ్రామ పంచాయతీల వద్ద, కార్యాలయంలో, ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను అర్పించి మరెన్నో త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్రం తెచ్చిన వ్యక్తులను మర్చిపోవదని బచ్చన్నపేట తహసిల్దార్ విశాలాక్షి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ. ప్రైవేటు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు 26 జనవరి అని అన్నారు భారతదేశ సామ్యవాద . లౌకిక. ప్రజాస్వామ్య. గణతంత్ర రాజ్యాంగ అవతరించిన రోజని ఇంకా ఎంతో మంది అమరుల త్యాగమే భారతదేశ స్వతంత్రం అని అలాంటి మహనీయుల ఆశయాలను నెరవేర్చే బాధ్యత భారతదేశంలోని ప్రతి ఒక్క పౌరునిపై ఉన్నదని వారు గుర్తు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సతీష్, పిఎసిఎస్సి ఆఫీస్ ముందు చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, గ్రామపంచాయతీలో స్థానిక సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఎంపీపీ ఆఫీసులో బి నాగజ్యోతి కృష్ణంరాజు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సిద్ధార్థ రెడ్డి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ నరేందర్, వెటర్నరీ హాస్పిటల్ పడమటి కేశవాపూర్, బచ్చన్నపేట, డాక్టర్ రామారావు , సిబిఐ బ్యాంకు, కాకతీయ బ్యాంకు మేనేజర్లు, కాంగ్రెస్ గద్దె వద్ద పట్టణ అధ్యక్షులు కోడూరు మహాత్మాచారి, బి ఆర్ ఎస్ గద్దె వద్ద పట్టణ అధ్యక్షులు గంధముల నరేందర్, బిజెపి గద్దె వద్ద సద్ది సోమిరెడ్డి, కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షులు, విజయ పాలకేంద్రం వద్ద వడ్డేపల్లి భాస్కర్ రెడ్డి, ఆటో యూనియన్, ట్రాక్టర్ యూనియన్, హమాలి యూనియన్, ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలో, కుల సంఘాల ఆధ్వర్యంలో, మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు, జాతీయ జెండాను ఎగరవేశారు...

# పెద్దాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో- 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరేసి అనంతరం పెద్దాపురం గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖబుక్స్ కంపాస్ బాక్స్ పెన్నులు అందజేసిన వారు. ఎదుల ప్రశాంత్ నేరల సుదర్శన్, బక్క అమరేందర్,బొమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో నోట్ బుక్స్ కంపాస్ బాక్సులు, పెన్నులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఘనతంత్ర దినోత్సవం గురించి ఈ దేశ మహనీయుల గొప్పతనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె లింగయ్య, మేకల లచ్చునర్సు, కోట్ల నరసింహ, పల్లె వెంకటయ్య, మేకల గోపాల్, బక్క పెద్ద కాశయ్య, ఎదుల గోపాల్, మేకల యాదయ్య, పగిళ్ల శీను, చిర్ర రవీందర్, నేరల నరసింహ, నాంపల్లి మురళి, పులిజాల కిషోర్, ఏదుల రాకేష్, చిర్ర ఆదాం, ఎద్దుల నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవాన్ని అవమానించిన ఎస్బిఐ బ్యాంకు మేనేజర్




**చేర్యాల,జనవరి 26 అక్షిత ప్రతినిధి:**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతదేశంతో పాటు మన తెలంగాణ రాష్ట్రమంతటా కుల మత భేదాలు లేకుండా అన్ని ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో అధికారులు, ప్రజలు ఘనంగా గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. కానీ సిద్దిపేట జిల్లాలోని చేర్యాల మండల కేంద్రానికి చెందిన భారతీయ స్టేట్ బ్యాంక్ అంగడి బజార్ శాఖ బ్రాంచ్ మేనేజర్ మాత్రం శుక్రవారం రోజున బ్యాంకు నందు జెండా ఆవిష్కరణ జరుపకపోవడంతో, బ్యాంకు మేనేజర్ గణతంత్ర దినోత్సవాన్ని అవమానించినట్లేనని పలువురు సందేశాన్ని వ్యక్తం చేశారు. బ్యాంకు మేనేజర్ అయి ఉండి జెండా ఆవిష్కరణ చేకపోవడం ఏమిటి అని ఈ విషయంపై పలువురు మేధావులు,నాయకులు, ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు.

# తాసిల్దార్. కార్యాలయంలో ఘనంగా.గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ తాసిల్దార్. కార్యాలయంలో శుక్రవారం దుండిగల్ గండి మైసమ్మ తాసిల్దార్. టి. సుచరిత ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు. ఘనంగా. జెండా ఆవిష్కరి ంచారు. అనంతరం తాసిల్దార్. మాట్లాడుతూ. ఎంతోమంది త్యాగాల స్వతంత్ర సమరయోధుల తమ ప్రాణాలను త్యాగం చేసి భారతదేశానికి స్వతంత్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్. రెహమాన్. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ప్రదీప్ రెడ్డి. భారతి. సర్వేర్. సునీత సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు వీఆర్ఏలు అటెండర్స్ తదితరులు పాల్గొన్నారు..



# పద్మశ్రీ పురస్కారంకు ఎన్నికైన కూరెళ్ళ కు సిపియం సన్మానం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విషిష్ఠ సేవలను గుర్తించి డా. కూరెళ్ళ విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్భంగా వెల్లంకి గ్రామంలో తన స్వగృహంలో సిపియం ఆద్వర్యంలో సన్మానం చేసి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది జీవితాన్నే సాహిత్యానికి అంకితమిచ్చిన డా.కూరేళ్ళ విఠలాచార్య ఈ ప్రాంత వాసులు కావడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ లభించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,గ్రంథాలయ చైర్మన్ కూరేళ్ళ నర్సింహచారి,వైస్ యంపిపి నాగటి ఉపేందర్,యంపిటిసి ఎర్రోళ్ళ లక్ష్మమ్మ, నాయకులు వనం ఉపేందర్ ,బల్గూరి అంజయ్య,గాదె నరేందర్,గొరిగె సోములు,కందుల హనుమంతు,బర్ల బాబురావు,ఆవనగంటి నగేష్ ,స్వామి,పిట్టల శ్రీనివాస్,ఎ పాల్గొన్నారు.

# ప్రొఫెసర్. కోదండరామ్ ఎమ్మెల్సీ నీ. కలిసిన ఉద్యమ నేతలు..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీగా. ఎన్నికైన సందర్భంగా. శుక్రవారం తన కార్యాలయంలో.కుత్బుల్లాపూర్ తెలంగాణ. ఉద్యమంలో క్రియాశీలకంగా. చురుకైన పాత్రలో పాల్గొన్న ఉద్యమకారులు. అశోక్ రెడ్డి కృష్ణారెడ్డి నరసింహులు ఎల్లారెడ్డి మర్యాదపూర్వకంగా. కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు..

# గణతంత్ర రాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు..!

## ఎస్ ఆర్ డి జి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. స్థానిక ఎస్ఆర్ డిజి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషాధనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమానికి పట్టణంలోని ప్రముఖ కంటి వైద్య నిపుణులు శ్రీమతి గౌరు వాసవి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులు కష్టపడి చదివి తమ యొక్క తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు అదేవిధంగా క్రీడలు మానసికొల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పుట్టల శ్రీనివాస్, జాతీయ నాయకులకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పతాకావిష్కరణ చేసి, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇటీవల మధ్యప్రదేశ్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఐ తైక్వోండో నేషనల్ ఛాంపియన్ షిప్ లో రజక పథకం సాధించిన ఐదవ తరగతి విద్యార్థి మాయరా కుల్సుం ను మరియు స్టేట్ చాంపియన్ షిప్ స్వర్ణ పథకం సాధించిన జూనైరా లను గౌరు వాసవి తో కలిసి సన్మానించి, పాఠశాల యాజమాన్యం తరఫున అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా గణతంత్ర దినోత్సవం గురించి విద్యార్థులకు తెలియజేస్తూ, భారతదేశ చరిత్రలో జనవరి 26, 1950వ సంవత్సరం భారతీయులందరం గుర్తు పెట్టుకోవాల్సిన అతి ముఖ్యమైన రోజు. 200 సంవత్సరాలపాటు బ్రిటీష్‌వారి పరిపాలనలో మగ్గిన మన దేశానికి మన దేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటివరకూ మనదేశ పరిపాలనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది.అలా.. 1950, జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి, డాక్టర్



బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా, భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. ఆ రోజు నుంచి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది. గణతంత్ర రాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అని అర్థం. కాగా.. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు ఎంతోమంది మేధావులు, ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు. ఎన్నో రకాల అంశాలతో చాలాకాలంపాటు రాజ్యాంగ ఏర్పాటుకు కృషిచేసి రూపొందించారు. రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు.1947 ఆగస్టు 29న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటయ్యింది. అనేక సవరణల అనంతరం 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలంలో పూర్తి చేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందింది ఇలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26వ తేదీ నుంచి అమలుజరిపారు. ఆనాటి నుంచి భారతదేశము “సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర” రాజ్యంగా అవతరించబడింది. అప్పటినుంచి ఈరోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాము. అని అన్నారు అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సరస్వతి, విజయలక్ష్మి, రమేష్, అశోక్ రామకృష్ణ ,రఫీ ,ప్రమోద్, అజ్గర్ శ్రావణి, వాణి, వసంత, నేహా నాగలక్ష్మి, సుధా, అరుణ రమ్య ,అనిత ,శోభ శిరీష ,శిరీష రెడ్డి , పాలడుగు శ్రావణి, పి ఇ టి దుర్గాప్రసాద్. విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజ్యాంగస్ఫూర్తినిపరిరక్షించాలి**

**సల్కునూరుసహకారసంఘం చైర్మన్ గడ్డం స్ఫురధర్ రెడ్డి**



**వేములపల్లి అక్షితప్రతినిధి :**

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపకల్పన చేసిన భారత రాజ్యాంగ స్ఫూర్తిన్ని పరిరక్షించాల్సిన సామజిక బాధ్యత ప్రతి పౌరుని పై ఉందని వేములపల్లి మండలం సల్కునూరుప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం చైర్మన్ గడ్డం స్ఫురధర్ రెడ్డి అన్నారు. శుక్రవారంప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయపతాకాన్నిఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సబ్బండ వర్గాల సంక్షేమంకోసంకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయాలనిఆకాంక్షించారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పరిరక్షించి, రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని భారతదేశానికే ఉందని,ప్రజాస్వామిక పాలన ద్వారానే రాజ్యాంగం ఆశించిన లక్ష్యాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతాయన్నారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వంతో పాటు అందరికీ న్యాయం అందాలనే మన భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇప్పటికీ, ఎప్పటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగానిలుస్తుందన్నారు. భారతరాజ్యాంగంఅమల్లోకి వచ్చిన రోజున జరుపుకునే ఈ పండుగనుప్రజలం దరూసగర్వంగాజరుపుకోవాలన్నారు. సంఘంలో రుణాలు పొందిన రైతులు సకాలంలో స్వల్ప దీర్ఘకాలిక వాయిదా లోపు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సల్కునూరు సర్పంచ్ అంకపాక రాజు,సంఘం డైరెక్టర్లు ఆరాల లింగయ్య, పోరెడ్డి వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి ,అలుగుబిల్లి సుధాకర్ రెడ్డి, రామా, బొమ్మగాని హరికృష్ణ ,పళ్ళ బిక్షం ,అనుముల పూరి జయసుధ, పల్నాటి జానకమ్మ ,సంఘం కార్యదర్శి వాకిటి నరేష్,జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇంతియాజ్ లతోపాటు సిబ్బంది వెంకన్న,వేణు , సాయి ,రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిత్రుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమల రమేష్ జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో మియాపూర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లమల రమేష్ జన్మదిన వేడుకలు మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు మానేపల్లి సాంబశివ రావు కేక్ కట్ చేయించి శాలువా కప్పి సత్కరించారు. మృదుస్వభావి సేవా భావంతో పనిచేసే రమేష్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఈ సంధర్భంగా అయన అభిలషించారు. ఆనంతరం రమేష్ కి అయన శ్రేయోభిలాషులు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. రమేష్ మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా నాకు శుభాకాంక్షలు, ఆశీస్సులు అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అయన తెలిపారు.

# బెదిరిస్తే భయపడం..

**-చోట నయీమ్ గా తీన్మార్ మల్లన్న**

**-కాళేశ్వరం పై అబద్దాల ప్రచారం**

**-బీజేపీ నాయకురాలిగా మాట్లాడుతున్నారు..**

**-కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అని అర్థం అవుతోంది.**

**-గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్..**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

నా మీద కక్ష సాధించాలని ప్రతి రోజు ఏదోక కేసు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు..ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసి కేసులు పెట్టినా నేను భయపడే ప్రసక్తే లేదని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు..శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ముందుగా పద్మశ్రీ అవార్డు పొందిన గడ్డం సమ్మయ్యకి శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..గవర్నర్ బీజేపీ నాయకు రాలిగా మాట్లాడు తున్నారు..రాజీనామా చేసి బీజేపీ తరపున పోటీ చేసుకోవచ్చని ఏద్దేవా చేశారు..ఇది చాలా శోచనీయమన్నారు. మేధావులు, ప్రజాస్వాముకవాదులు ఇది ఖండించాలి.. కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అని అర్థం అవుతుందన్నారు.. కోదండరాం ఓకే చేసి దాసోజు శ్రవణ్ ఎందుకు చేయలేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. దాసోజు శ్రవణ్ ఇంటలరక్చువల్ కాకుండ కోదండరామ్ ఎలా అయ్యారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ షెడ్యూల్ రెండు విడతలుగా ఇవ్వడమే మిలాఖత్ అవ్వడం అని క్లియర్ గా అర్థమైందన్నారు. పక్షపాతవైఖరితో వ్యవహరిస్తుందన్నారు. వ్యక్తిగతంగా కౌశిక్ రెడ్డి మీద మాట్లాడడం సరికాదన్నారు. గత ప్రభుత్వం 1,75 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసింది.. కావాలంటే శాఖలవారీగా వివరాలు ఇస్తామన్నారు. టీఎస్పీఎస్సీ లో కూడా పొలిటికికల్ వాళ్ళను తీసుకున్నారు..మాకు తీసకువద్దని చెప్పి మీరు రిటైర్డ్ వాళ్లను ఎలా తిసుకున్నారని ప్రశ్నించారు. గవర్నర్ ఇవన్నీ చూడాలని గుర్తు చేశారు..ఒక సీఎం మాట్లాడే బాషనేనా..మామూలు కార్యకర్త కూడా అలా మాట్లాడడు..కాళేశ్వరం మీద పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు..1,25 లక్షల ఎకరాలకు నీళ్లు విడుదల చేశా అన్నారు. ఒక మంత్రి 50 వేల ఎకరాలకు రాలేదు అంటున్నారు..సీఎం, మంత్రుల బాష, భయపెట్టడం మంచిది కాదు. అధికారం వచ్చింది ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే చెల్లదు..తీన్మార్ మల్లన్న అనే వ్యక్తిని చోటా నయీమ్ ను తయారు చేస్తున్నారు. నామీదే కేసుకు పెడుతు న్నారంటే పేదల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు.. తెలంగాణ ప్రజలకు సేవ చేయడానికి ఎన్ని కేసులు ఎదురైనా భయపడను..పిచ్చి వేషాలు వేస్తే జనాలు సహించరన్నారు. ముఖ్యంగా గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు..

## ఎటువంటి ఆధారం లేకుండా నాపై నా భార్యపై కేసు పెట్టారు..?

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...

జనగామ, అక్షిత ప్రతినిధి:

ఎటువంటి ఆధారాలు లేకుండా నాపై, నా భార్య పై అక్రమ కేసు బనాయించారు.నేను కాని, నా భార్య కాని భూముల గురించి ఏనాడుఎవరితో గొడవ పడలేదు..బెదిరించలేదు..ఆక్రమించలేదు. -కేసు పెట్టేటప్పుడు సంఘటన ఎక్కడ జరిగింది..ఎప్పుడు జరిగింది..ఎవరు ఉన్నారు.. ఆధారాలు ఏమిటనేవి కనీస బాధ్యతగా చూడకుండా కేసు నమోదు ఏంటని జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి పోలీసులపై మండిపడుతున్నారు.ఒకవేళ భూమికి సంబందించిన సమస్య అయితే సివిల్ కోర్టుకు వెళ్ళాలి.-ఎవరు ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు. చట్టం న్యాయం మీద నమ్మకం ఉంది.అన్ని రకాల పోరాటం కొనసాగుతుందన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న గరిడేపల్లి ఎంపిడిఓ కె వనజ

గరిడేపల్లి అక్షిత న్యూస్.



సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారుల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా సేవకులుగా పని చేస్తున్న వారిని గుర్తించి అటువంటి వారికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుంది అందులో భాగంగా ఈ 2024 జనవరి 26 , 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా గౌరవ కలెక్టర్ వినయ్ క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా గరిడేపల్లి మండలానికి చెందిన ఎంపిడిఓ శ్రీమతి కె వనజ, ఎంపిడిఓ కార్యాలయం టైపిస్ట్ జి వరుణ్ వీరిరువురూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గరిడేపల్లి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ప్రజలు ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయ (ఎంపిడిఓ)అభివృద్ధి అధికారి శ్రీమతి. కె. వనజ మేడం గారికి, టైపిస్ట్ జి.వరుణ్ కుమార్ గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలకు ఉత్తమ అధికారిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

గరిడేపల్లి అక్షిత న్యూస్.



సూర్యాపేట జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ అధికారిగా కలెక్టర్ వినయ్ క్రిష్ణారెడ్డి గారి చేతుల మీదుగా సూర్యాపేట జిల్లా హుజూరునగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లిలోని (కేవీకే) కృషి ఉద్యాన శాస్త్రవేత్త, సిహెచ్.నరేష్ మరియు గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, ఎన్.సుగంది ఇరువురు ఉత్తమ అధికారులుగా సూర్యాపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంను అందుకున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ కెవికె ద్వారా చేపట్టిన వివిధ శిక్షణ, విస్తరణ కార్యక్రమాలు, క్షేత్ర సందర్శన, క్షేత్ర పరిశీలనలు ద్వారా రైతులను చైతన్యం చేయడం మరియు వ్యవసాయ అనుబంధ రంగాల్లో విస్తృత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ఈ ప్రశంసా పొందినట్లు తెలిపారు. కేవీకే బోర్డ్ యాజమాన్యం, శాస్త్రవేత్తలు మరియు ఆఫీస్ ఇతర సిబ్బంది యొక్క కృషి సహకారం ను అందించిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఉత్తమ అధికారిగా ఈ ప్రశంసా పత్రం అందుకోవడంతో బాధ్యత ఇంకా పెరిగిందని ఇంకా ఎక్కువ మొత్తంలో విస్తరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ సీనియర్ సైంటిస్ట్ కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త, సిహెచ్.నరేష్ మరియు గృహవిజ్ఞాన శాస్త్రవేత్త, తెలిపారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న తాడ్వాయి తాహశీల్దార్ రవీందర్

తాడ్వాయి, జనవరి 26



ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను అందించే జిల్లా ఉత్తమ అవార్డులల్లో భాగంగా ఉత్తమ తాహశీల్దార్ గా తాడ్వాయి మండలంలో గా విధులు నిర్వహిస్తున్న తోట రవీందర్ ఉత్తమ అవార్డు లభించింది. ఈ సందర్భంగా తాహశీల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ ఈ అవార్డు నాకు రావడం నాకు ఇంకా మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. అవార్డును జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర ఉత్సవాల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించడం, సేవా దృక్పథం, ఉద్యోగుల సహకారం వల్లే తనకు అవార్డు లభించింది అన్నారు. అవార్డు మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. అదేవిధంగా అవార్డు రావడం పట్ల ఉద్యోగులు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# కేజీబీవీ లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

తాడ్వాయి, అక్షిత ప్రతినిధి

తాడ్వాయి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఘనంగా 75వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఓ సుజాత జెండాను ఎగురవేశారు తదనంతరం స్వాతంత్రాన్ని సాధించి పెట్టిన త్యాగధనుల గురించి, రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ గురించి విద్యార్థులకు వివరించారు రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని విద్యార్థులకు గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రీడలు పాటల పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓ సుజాత ఎస్ ఎం సి చేర్మన్ మానస విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# న్యాయం కోసం భర్త ఇంటి ఎదుట ధర్నా

- వెల్లంకి లో భర్త మోసం చేశాడని ఇంటి ముందు కుటుంబ సభ్యులతో ధర్నా
- పెళ్ళై 12 సంవత్సరాలుగా పిల్లలు పుట్టడం లేదని శారీరకంగా, మానసికంగా హింసా
- మూడు సంవత్సరాల క్రితం మరొకరికి పెళ్లి చేసుకున్న వైనం
- న్యాయం చేయమని భార్య గుని సరిత ధర్నా
- ఇంటి ముందు టెంట్ వేసి, వంట వార్పు
- న్యాయం జరిగే వరకు విరమించేది లేదంటున్న కుటుంబ సభ్యులు



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

జిల్లాలోని రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో భర్త మోసం చేశాడని ఇంటి ముందు భార్య ధర్నా చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గుని దేవేందర్(38) అనే వ్యక్తి చిట్యాల మండలం, ఎలికట్టే గ్రామానికి చెందిన సరిత(33) తో 2011 మే 15 న ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో వివాహం చేసుకున్నారు. కానీ వారికి సంవత్సరాలు గడిచిన పిల్లలు పుట్టడం లేదని భార్య సరిత ను శారీరకంగా, మానసికంగా హింసిస్తూ ఇబ్బందులకు గురి చేస్తూ, 2020 లో వేరొక వ్యక్తితో మరొక వివాహం చేసుకున్నట్లు, గత రెండు మూడు నెలల కాలంలో గ్రామంలో అత్త మామ ల దగ్గర ఉంటుండగా తాను వచ్చి ఇబ్బంది పెడుతూ, హింసిస్తున్నారని, గురువారం రోజు ఇంట్లో వారు అమే సామాన్లు ఇంటి బయట వేసి వెళ్ళిపొమ్మని గెంటేసి, ఇంటికి తాళం వేసుకున్నట్లు తెలిపారు. ఈ విషయం తన తల్లి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి, శుక్రవారం నాడు తనకి న్యాయం చేయాలని, ఇంటి ముందు టెంట్ వేసి వంట వార్పు నిర్వహించి ధర్నా చేశారు. తనకి న్యాయం చేయాలని కోరుతూ, న్యాయం జరిగే వరకు ధర్నా విరమించేది లేదని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

కొత్త లేబర్ చట్టాలు రద్దు చేయాలి

ఆయకట్టుకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి

రైతు సంఘం ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రైతు చట్టాలపై కేంద్రం ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సిఐటియూ మద్దతు తెలిపారు. సిపిఎం కార్యాలయం నుండి ఎన్ఎస్పి క్యాంపు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, ఇందిరా గాంధీ విగ్రహం రాజీవ్ చౌక్ మీదుగా ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో తీసుకువచ్చిన రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేశారని దాని ఫలితంగా ప్రధాని మోడీ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించాలని కానీ ఇప్పటివరకు ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పండిన పంట మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతు చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు ఆ సమయంలో రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. కొత్తగా ప్రభుత్వం తీసుకువచ్చే లేబర్ చట్టాలను రద్దు చేసుకోవాలన్నారు. ఎడమ కాలువ పరిధిలోని ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని లేకపోతే ప్రజలు బలమైన పోరాటాలు చేసి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు.



ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి మత రాజకీయం చేస్తూ వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా లబ్ది పొందాలని మోడీ చూస్తున్నాడని ఆరోపించారు మోడీ మోసపూరిత విధానాలను ప్రజలు గ్రహించి వచ్చే ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రైతులు కార్మికులు ప్రజల పక్షాన భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, రవి నాయక్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, గోవర్ధన, శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, మంద రాజు, బిఎం నాయుడు, వెంకట్ రెడ్డి, రామచంద్ర, కోడి రెక్క మల్లయ్య, రామ్ రెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెప రెప లాడిన మువ్వన్నెల జెండా







మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ డివిజన్ లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కోర్టు సముదాయంలో ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా సీనియర్ సివిల్ జడ్జి సంజయ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుమాబాల పాల్గొన్నారు. పోలీస్ సబ్ డివిజన్ లో డిఎస్పి పి.వేంకటగిరి, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, మండల పరిషత్ లో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ తిరునగరు భార్గవ్, విద్యుత్ డివిజన్ లో డివిజనల్ ఇంజనీర్ ఐ. వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సమరథ్ శ్రీనివాస్, పిఆర్ డివిజన్ లో ఈఈ మాధవి, ఆర్ అండ్ బి డివిజన్ లో ఈఈ మల్లేష్, ఒన్, టూ, రూరల్ పోలీసు స్టేషన్ లలో ఇన్స్పెక్టర్లు రాఘవేందర్, ఎ. నర్సింహారావు, సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీలో కార్యదర్శి శ్రీధర్, ఆర్డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ లో డిఇఇ సంపత్ కుమార్, మిషన్ భగీరథ ప్లాంట్ లో డిఇఇ ఎండి అన్వర్, బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, బిజెపి కార్యాలయంలో రాష్ట్ర బిజెపి నాయకులు సాతినేని శ్రీనివాస్, టీడిపి కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

# గణతంత్ర దినోత్సవం రోజు ప్రోటోకాల్ రగడ

కోడంగల్, అక్షిత ప్రతినిధి:



కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని మద్దూరు మండలం మొమినాపూర్ గ్రామంలో ఇరుపాటిల మధ్య ప్రోటోకాల్ రగడ,గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర జాతీయ జెండాను ఎగరేయకుండా, అవమానపరిచారని, అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు పండిపడ్డారు. అదే గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవానికి మండల అధికారులు ప్రజా ప్రతినిధులు, ఎవరూ రాకుండానే, బి బి.ఆర్. ఎస్ చెందిన గ్రామ సర్పంచ్ గోవర్ధన్ ప్రారంభించి,జాతీయ జెండాను ఎగరవేయడంతో, ఇరుపాటిల మధ్య ఒక్కసారిగా రాజకీయం హిట్ ఎక్కింది..ప్రోటోకాల్ పాటించకుండా నూతన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆగ్రహంతో మండిపడుతున్నారు..ముఖ్యమంత్రి నియోజకవర్గం లో ఇలాంటి సంఘటన జరగడంపై అధికార పార్టీ చెందిన నాయకులు మండిపడుతున్నారు.

# మేడారం జాతర అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సీతక్క

జాతర పనులు ఈ నెల చివరి వరకు పూర్తి కావాలి



తాడ్వాయి అక్షిత

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతర అభివృద్ధి పనులను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ఎస్పీ శబరిష్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొదటగా వి ఐ పి పార్కింగ్ స్థలాన్ని , ఆర్టీసీ బస్ స్టాండ్ , హరిత హెూటల్ , జంపన్న వాగు స్నాన ఘటలు, స్థూపం రోడ్ , కొత్తూరు సమీపం లోని మరుగు దొడ్ల పనులను పరిశీలించారు. అనంతరం కన్నేపల్లి గ్రామం లోని సారలమ్మ దేవాలయ పరిసరాలను పరిశీలించారు ఈ సందర్భంగా స్థానిక పూజారి కాక రంజిత్ దేవాలయ సమీపం మరుగు దొడ్లు, త్రాగు నీరు , లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. వెంటనే సంబంధిత అధికారులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మీడియా తో మంత్రి మాట్లాడుతూ ఈ నెల చివరి లోపు జాతర పనులు పూర్తి ఔతయని తెలియ జేశారు. దేశం లో ఎక్కడ లేనటువంటి విధంగా ఎలాంటి డబ్బులు చెల్లించకుండా దైవ దర్శనం జరిగే ప్రసిద్ధ ఆలయ ప్రాంతం మన మేడారం అని కాబట్టి అధికారులు పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకలం లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) పి శ్రీజ, దేవాదాయ శాఖ అధికారి రాజేంద్రర్ , పంచాయతీ అధికారి వెంకయ్య, ఈ ఈ అజయ్ కుమార్ , డి ఎస్ పి రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు



## మహిళా ఫిర్యాదుతో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు నమోదు

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం26**

మేడ్చల్ జిల్లా పోచారం పోలీస్ స్టేషన్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అతని భార్య నీలిమా మరో వ్యక్తి మధుకర్ రెడ్డి పై శుక్రవారం కేసు నమోదు చేసిన పోచారం పోలీసులు క్రైమ్ నంబర్ 50/2024 ఐపీఎస్ 427,447,506 ఇతర సెక్షన్ల కింద కేసు నమోదు పీర్జాదిగూడ బుద్ధానగర్ కాలనీకి చెందిన ముచ్చెర్ల రాధిక అనే మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు ఘట్కేసర్ మండలం చౌదరిగూడ గ్రామం సర్వే నంబర్ 796లో 150 గజాల ఇంటి స్థలానికి తప్పుడు పత్రాల సృష్టించి అక్రమంగా స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారని సదురు మహిళ ఫిర్యాదు చేశారు...

## 75 మీటర్ల జెండాతో కవాతు ఘనంగా. గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**-ఆఫ్ డెమోక్రసీ థీమ్ తో రెసోనెన్స్ విద్యార్థినుల అతిపెద్ద మానవహారం...**

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**









రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను.. దుండిగల్ క్యాంపస్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'మదర్ ఆఫ్ డెమోక్రసీ' థీమ్ తో విద్యార్థినులు భారతదేశ మ్యాప్ ఆకారంలో మానవహారంగా ఏర్పడ్డారు. ఇది అతిపెద్ద మానవహారం. 75 మీటర్ల పొడవు గల భారతదేశ జెండాతో కవాతు నిర్వహించారు. ఈ కవాతులో విద్యార్థులతో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయం వ్యవస్థాపకులు, మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి భారతీయం సత్యవాణి, రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా. భారతీయం సత్యవాణి మాట్లాడుతూ 75 మీటర్ల భారత జెండాతో కవాతు చేస్తూ వినూత్న రీతిలో గణతంత్ర దినోత్సవాన్ని జరిపిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ హైదరాబాద్ సెంటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం 2024 థీములు.. 'వికాస్ భారత్' అభివృద్ధి చెందిన భారతదేశం. భారత్ లోక్ తంత్ర కి మాతృక' భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి ఈ గణతంత్ర దినోత్సవ పెరేడ్ లో మహిళా కేంద్రీకృత – త్రి – సేవలను చేర్చడం ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని సూచిస్తుందని తెలిపారు. రెసోనెన్స్ విద్యా సంస్థలలోని విద్యార్థినులతో ఈ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగానూ, గర్వంగానూ ఉందన్నారు. మహిళలు కేంద్రంగా 75వ గణతంత్ర దినోత్సవంలో భాగమైనందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఇటువంటి వేడుకలు మన గతాన్ని గౌరవించడమే కాకుండా భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, 600 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు...

## కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ నగరంలో గల రంగసాయిపేటలో ఈరోజు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు మహంకాళి ఆవరణలో ఉన్న గ్రంథాలయం ముందు ఏర్పాటుచేసిన జెండాను కాకతీయ సేవాసమితి అధ్యక్షుడు మండల నరసింహా రాములు హాజరై జెండా ఎగురవేశారు ఈ కార్యక్రమంలో నాగరాజా చారి సంతోష్ రాజేష్ రామకృష్ణ మురళి చంద్రశేఖర్ కోక సత్యనారాయణ కుమార్ జీకే సత్యం దుర్గేష్ మనోహర్ ఆవునూరి కుమార్ గుండు బాబురావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు ఉపాధ్యాయులు రిటైర్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైదాన ప్రాంత గిరిజన సంఘం అధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మైదాన ప్రాంత గిరిజన సంఘ ఆధ్వర్యంలో నడిగడ్డ తండాలో సి. ఆర్. పి .యఫ్ క్యాంపు దగ్గర డా: బి. ఆర్ .అంబేద్కర్ విగ్రహం ముందు జాతీయ జెండాను మైధన ప్రాంత గిరిజన సంఘ రాష్ట్ర కన్వీనర్ వి. తుకారాం నాయక్ ఆవిష్కరించడం జరిగింది . అతను మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావస్తుంది. మన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం, భారత రాజ్యాంగ కమిటి ఛైర్మన్. డా: బి. ఆర్ . అంబేద్కర్, బాబు రాజేంద్ర ప్రసాద్ ,తదితరులు ఎంతో మంది మేదావుల ఆలోచనలు, అభిప్రాయాలు, అనేక దేశాల రాజ్యంగాల అధ్యయనం అనంతరం భారత రాజ్యాంగాన్ని వ్రాయడం జరిగింది. మన రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలు, ప్రాథమిక హక్కులు పొందుపరచబడి వున్నాయి. మన రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం లక్ష్యాలుగా, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామ్యవాదం సాధనాలుగా నిర్దేశించబడినది. 75సంవత్సారాల కాలంలో మారుతున్న కాలానికి అనుగుణంగా అనేక మార్పులు, చేర్పులు చేయడం జరిగింది, దేశంలో నేటికి పేదరికం, అనారోగ్యం, నిరుద్యోగం దారిద్యం, అసమానతలు నిరక్షరాస్యత, లంచగొండితనం, పెరిగిపోయింది, కొద్ది మంది స్వార్ధపరులు, అవకాశవాదుల ప్రయోజనాల కోసం కులం, మతం ప్రాంతం పేరుతో ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు ఇటువంటి తప్పుడు చర్యల వల్ల దేశంలో అంతర్గత కలహాలు చెలరేగే ప్రమాదం పొంచి వున్నది. అభివృద్ధి, సంక్షేమం కుంటుపడుతుంది. కాబట్టి ప్రతి వ్యక్తి భారత రాజ్యాంగంలో వున్న పీఠిక ను చదివి అర్థం చేసుకుని రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం సంసిద్దులు కావాలని వి.తుకారాం నాయక్ కోరారు. ఈ కార్యక్రమము మైదాన ప్రాంత గిరిజన సంఘం సపవత్ హనుమంతు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామి నాయక్, దశరత్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రత్నాకర్, సురేష్, అబ్రహం, మోహన్, సుధాకర్, సంపత్, ఆంజనేయులు, కైలాస్, మహేష్, బాలు, లక్కు నాయక్, ఈశ్వర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# మతసామ్యరసానికి ప్రతీక సైదన్న ఉర్సు







**ఊరేగింపుతో సైదన్నకు గంధం సమర్పణ.**

**వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలి.**

**జాన్ పహాడ్ లో కోటి నిధులతో మౌలిక వసతుల కల్పన.**

**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్న రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

మత సామరస్యానికి ప్రతీకగా జాన్ పహాడ్ సైదన్న ఉర్సు నిలుస్తుందని రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలకీడు మండలం జాన్ పహాడ్ ఉర్సు లో గంధం సమర్పించే కార్యక్రమంలో పాల్గొని సైదన్న దర్గాలో గంధం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిమ గల సైదన్న దర్శనం అలాగే ఆశీర్వాదం పొందడం అదృష్ట%శీ%గా భావిస్తున్నానని స్పష్టంచేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సైదన్నను వేడుకున్నానని వెల్లడించారు. తెలంగాణతో పాటు సరిహద్దు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నందున ఎక్కడ కూడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాన్ పహాడ్ లో మౌలిక వసతుల కల్పనకు కోటి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు జాన్ పహాడ్ కు ఎంతో అభివృద్ధి జరిగిందని , జాన్ పహాడ్ నుండి నేరేడు చర్ల రోడ్డు కూడా మా హయాంలో చేపట్టామని తెలిపారు. ఈ ప్రాంత తండాలకు నీటి సదుపాయం కల్పించేందుకు త్వరలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, డి.యస్.పి. ప్రకాష్, ఎంపీపీ గోపాల్ , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గాగిల్లాపూర్ వార్డ్ కార్యాలయంలో ఘనంగా. గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక పరిది గాగిల్లాపూర్ వార్డు కార్యాలయంలో శుక్రవారం ఒకటో వార్డు కౌన్సిలర్. కుంటీ అరుణ. నాగరాజు. ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు. పాఠశాల విద్యార్థులతో ఘనంగా. జెండా ఆవిష్కరించారు. అనంతరం కౌన్సిలర్. కుంటి అరుణ నాగరాజు మాట్లాడుతూ. ఎంతోమంది త్యాగాల స్వతంత్ర సమరయోధుల తమ ప్రాణాలను త్యాగం చేసి భారతదేశానికి స్వతంత్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. నేడు దేశ ప్రజల అనుభవిస్తున్న హక్కుల్ని వారి పోరాట ఫలితం అన్నారు. ఆశలను ఆదర్శాలను స్ఫూర్తిగా. తీసుకొని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది. సీనియర్ నాయకులు పాల్గొన్నారు...

## దామెరలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండలంలోని దామెర గ్రామంలో మండల ప్రాథమికోన్నత పాఠశాలలో 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని దామెర గ్రామానికి చెందిన మంగి లచ్చయ్య జ్ఞాపకార్థంగా వారి మనుమడు మంగి మహేష్ పాఠశాలల్లోని క్లాస్ ఫస్ట్ సెకండ్ విద్యార్థులకు దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుసి పాక వెంకటయ్య చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య పాల్గొని మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని పాఠశాలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని పాఠశాల విద్యార్థులు ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని మహనీయుల బాటలో నడవాలని డాక్టర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మదిలో పెట్టుకొని ఉన్నత చదువులు చదివి ఐఏఎస్ ఐపీఎస్ జడ్జిలుగా ఎదగాలని మంచిగా చదివే విద్యార్థులకు దీవెన ఫౌండేషన్ ముందు ఉంటదని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుషిపాక రఘుపతి, అక్షిత రిపోర్టర్ పూదరి సైదులు, గిరిజన సంస్కృతి రిపోర్టర్ మంగి మహేష్, ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త గురుజ మహేష్, పూజారి కృష్ణ, ప్రవీణ్, పరమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

మేడ్చల్, అక్షిత బ్యూరో:
దుండిగల్ పరిధి గండిమైసమ్మలోని పురపాలక కార్యాలయంలో శుక్రవారం. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా. కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన దుండిగల్ పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ఈ సందర్భంగా. గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, కమీషనర్ కే. సత్యనారాయణ రావు. మేనేజర్ టీ. నర్సింహులు ఆర్వో సునంద. కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, కంప్యూటర్స్ ఆపరేటర్స్ వార్డ్ ఆఫీసర్లు. మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఎంపీడీవో అవార్డు అందుకున్న ప్రవీణ్ కుమార్

**గోవిందరావుపేట, అక్షిత ప్రతినిధి**




ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను అందించే జిల్లా ఉత్తమ అవార్డులల్లో భాగంగా జిల్లా ఉత్తమ ఎంపీడీవో గా మండలంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ ఉత్తమ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు నాకు రావడం నాకు ఇంకా మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. అవార్డును జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర ఉత్సవాల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించడం, సేవా దృక్పథం, ఉద్యోగుల సహకారం వల్లే తనకు అవార్డు లభించింది అన్నారు. అవార్డు మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. అదేవిధంగా అవార్డు రావడం పట్ల ఉద్యోగులు సిబ్బంది హర్ష వ్యక్తం ప్రకటించి శుభాకాంక్షలు తెలిపారు.

## పులిపాటి ప్రసాద్ పార మెడికల్ కళాశాలలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ఖమ్మం నగరంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ నర్సింగ్ పార మెడికల్ కళాశాల నందు 75 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం నందు గల శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వేంకటేశ్వర్లు మాతృ శ్రీ హాస్పిటల్ డాక్టర్ నీరజ కావ్య హాస్పిటల్ డాక్టర్ కావ్య చంద్ కావ్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ యలమూడి రవీందర్ పాల్గొని గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు వైద్యరంగం నందు నర్సింగ్ పారామెడికల్ రంగానికి గల విశిష్టత గురించి వివరించారు. గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా కళాశాల నందు నిర్వహించిన పలు ఆటల పోటీలు మరియు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు వచ్చిన అతిథులచే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమము నందు కళాశాల అధ్యాపక బృంధం జ్యోతి ప్రతాప్ అరుణ సాయి శ్రీ కీర్తి శ్వేత స్వాతి కృష్ణవేణి రామకృష్ణ ప్రవీణ్ కుమార్ రాజేశ్ చంద్రశేఖర్ చంటి శ్రీనివాస్ సుజాత విద్యార్ధిని విద్యార్థులు పాల్గోన్నారు.

## జెండా పండుగకు దుమ్మా... తాళం తీయడం మరిచారు

అక్షిత న్యూస్ మాడుగులపల్లి:



మండల కేంద్రంలో ఉన్నటువంటి మండల విద్యా అధికారి కార్యాలయం లో అధికారి జెండా పండుగకు దుమ్మా కొట్టారు దేశమంతా జనవరి 26 ఒక పండుగలా జరుపుకుంటుంటే నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండల కేంద్రంలో మాత్రం మండల విద్యా వనరుల కేంద్రం అధికారి మాత్రం నిమ్మకు నీరుతున్నట్టుగా కార్యాలయం తాళం కూడా తీయకుండా ఉండడం గమనార్థం ! కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది కూడా జెండా పండుగకు రాకపోవడం ఇది ఎవరి నిర్లక్ష్యము మండలంలో ఉన్నటువంటి కుల సంఘాలు చర్చ వేదికగా పెట్టుకుంటున్నాయి.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



## ఫేక్ విద్యాబాలన్!

ఫేక్ అకౌంట్, నకిలీ ఫోన్ నంబర్.. ఏకంగా రెండు ఇబ్బందుల బారినపడ్డారు ప్రముఖ నటి విద్యాబాలన్. వరుసగా రెండుసార్లు ఇన్‌స్టా ద్వారా, తన పేరుతో చలామణి అవుతున్న నకిలీ ఫోన్ నంబర్ గురించి జనానికి వెల్లడించారు. ఆ నంబర్‌తో ఓ వ్యక్తి తన పేరుతో అందరికీ ఫోన్లు చేస్తున్నాడని, వాట్సాప్ డీపీలో కూడా తన ఫొటోనే ఉంచుకుని తప్పుదోవ పట్టిస్తున్నాడని వాపోయారు. మరొకరైతే.. తన పేరును సూచించేలా ఫేక్ ఇన్‌స్టా అకౌంట్ తెరిచారని ఆందోళనగా చెప్పారు విద్యాబాలన్. తన లాయర్లు ఇప్పటికే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని, ఆ ఫోన్ లేదా అకౌంట్ నుంచి సందేశాలు అందితే పట్టించుకోవద్దని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు సెలెబ్రిటీల అకౌంట్లను పోలిన ఖాతాలు తెరిచి డబ్బు కోసం, ఇతరత్రా సాయాల కోసం వెంటపడటం సర్వసాధారణం అయిపోయింది. తస్మాత్ జాగ్రత్త!



## అందమైన పాటలా అద్భుతంగా తీశారు



విజయ్ బిన్నీ 'నా సామిరంగ' సినిమాను అందమైన పాటలా చాలా అద్భుతంగా తీశారని అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున అన్నారు. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మించారు. కొరియోగ్రాఫర్ నేపథ్యమున్న విజయ్ బిన్నీ ఈ సినిమాకు దర్శకుడిగా వ్యవహరించారు. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న విడుదలై చక్కటి టాక్‌తో ప్రేక్షకులను అలరిస్తోంది. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్, టీవీ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ గురువారం అభినందన సభ ఏర్పాటుచేసింది. నాగార్జున, అల్లరి నరేశ్ ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కంగ్రాట్స్ మీట్‌లో 'నా సామిరంగ' చిత్ర బృందాన్ని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. నాగార్జున మాట్లాడుతూ 'విజయ్‌తో పనిచేయడం అద్భుత అనుభవాన్నిచ్చింది. మా అందరినీ చాలా జాగ్రత్తగా చూసుకుంటూ కళ్లు మూసి తెరిచేలోగా చక్కగా సినిమాను పూర్తిచేశాడు.. ఒక పాటలా చాలా అందంగా తీశాడు. కొరియోగ్రాఫర్ అనిపించుకున్నాడు. నేను 95కు పైగా సినిమాలు చేశాను. క్లారిటీతో ఉన్న అతికొద్ది మంది దర్శకుల్లో విజయ్ ఒకరు. విజయ్‌కి, డ్యాన్సర్స్ అసోసియేషన్‌కి ఆల్ ది బెస్ట్' అని చెప్పారు. 'నాగార్జున గారు ఇచ్చిన ప్రేమను మర్చిపోలేను. ఆయనే నన్ను దర్శకుడిని చేశారు. డైరెక్టర్ కావాలని ఆశపడుతున్న చాలా మంది కొరియోగ్రాఫర్స్‌కి అందరి సపోర్ట్ కావాలి' అని దర్శకుడు విజయ్ బిన్నీ అన్నారు. కార్యక్రమంలో శేఖర్ మాస్టర్, సుజాత మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



## అందుకు గర్వపడుతున్నా

'సీతారామం' చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేసి యువతరం హృదయాలను దోచుకుంది మరాఠీ భామ మృణాల్ ఠాకూర్. తెలుగులో ఎంట్రీకి ముందే కొన్ని హిందీ, మరాఠీ సినిమాల్లో నటించినా.. 'సీతారామం' చిత్రమే ఈ అమ్మడి కెరీర్‌కు బ్రేక్‌నిచ్చింది. గత ఏడాది ఆమె నటించిన 'హాయ్ నాన్న' హృద్యమైన కుటుంబ కథగా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఈ సినిమా విజయానందాన్ని ఆస్వాదిస్తున్న ఈ భామ తెలుగు చిత్రసీమపై ప్రశంసలు కురిపించింది.



## కమల్ 233 ప్రాజెక్ట్ ఆగిపోయిందా?

అగ్ర కథానాయకుడు కమల్‌హాసన్ 'విక్రమ్' తర్వాత కెరీర్‌లో స్పీడ్ పెంచారు. వరుసగా సినిమాల్ని పట్టాలెక్కిస్తున్నారు. అయితే ఆయన గురించిన ఓ తాజా కబురు ఒకటి నెట్టింట ఆసక్తికర చర్చకు దారి తీసింది. కమల్‌హాసన్ నటించనున్న ఓ ప్రాజెక్టు గురించి ఆ చిత్ర నిర్మాణ సంస్థ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ ఈ ప్రచారానికి బలాన్ని చేకూర్చుతోంది. కమల్‌కు చెందిన నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్‌నేషనల్ హెచ్. వినోద్ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. కమల్‌హాసన్ నటిస్తున్న 233 సినిమా ఇది. కమల్‌హాసన్‌ను దృష్టిలో ఉంచుకొని దర్శకుడు వినోద్ పవర్‌ఫుల్ కథను సిద్ధం చేసినట్లు అప్పట్లో వార్తలు కూడా వచ్చాయి. ఈ సినిమా ఆగిపోయిందంటూ ఇటీవల జోరుగా ప్రచారం జరుగుతోంది.

స్లీవ్ లెస్ డ్రెస్‌లో మనసు దోచేస్తున్న తేజస్వి ప్రకాష్..

## నూతన భవనాలను ప్రారంభించిన సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి నూతనంగా నిర్మించిన మహిళ సమాఖ్య భవనం,మరియు ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ భోజన శాల ను సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ , జడ్పీ కో ఆప్షన్ మాజీ బూర్ రహేమాన్ తో కలిసి ప్రారంభించా రు.ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల్లో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చెప్పటి గ్రామాని సస్యశ్యామలం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ శ్రీనివాస మూర్తి,ఉప్ప సర్పంచ్ అజీజ్,వార్డు సభ్యులు యాదయ్య, శ్రీను,పెంటయ్య గౌడ్,విజయ్ కుమార్,శ్రీరామ్ ,జంగయ్య,గిరి కో ఆప్షన్ బుచ్చయ్య, సి . సి లక్ష్మయ్య,నాయకులు మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య,మోహన్ లాల్, ప్రకాష్ గౌడ్,శ్రీకాంత్ యాదవ్,రాఘవేందర్ గౌడ్,సుధాకర్,శ్రీనివాస్ రెడ్డి,రమేష్,సంపత్,శ్రీశైలం,ప్రహ్లద గౌడ్,రాధాకృష్ణ,రాజేందర్ రెడ్డి,గౌస్,కృష్ణ, మహిళ సంఘం అధ్యక్షురాలు శోభ,జుబేధా బేగం,కల్పన ,మంగమ్మ ,చంద్రకళ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ డా: కూరెళ్ల విఠలాచార్య ని గ్రామ సర్పంచ్ ఘన సన్మానం



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

యదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కూరెళ్ళ విఠలాచార్య కి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించిన సందర్భంగా వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి విఠలాచార్య ని గ్రామపంచాయతీ భవనంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విఠలాచార్య ఆలోచన విధానాలకు అనుగుణంగా తాను కూడా గ్రామానికి ఏదో చేయాలనే తపనతోనే గ్రామపంచాయతీ భవన నిర్మాణం మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలియజేశారు అలాగే విఠలాచార్య గ్రామ ప్రజలందరికీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు గ్రామ వార్డు సభ్యులు బి అర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ చే అవార్డు అందుకున్న లైన్మెన్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని లక్ష్మాపూర్ సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న, బండనగారం లైన్ మెన్ నరసింహారెడ్డి కి గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనగామ కలెక్టర్ శివలింగయ్య చేతుల మీదుగా బెస్ట్ అవార్డు అందుకున్నారు, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ విశేష సేవలు అందించిన లైన్మెన్ నర్సింహారెడ్డి బెస్ట్ అవార్డు రావడం అభినందనీయమని సర్పంచ్ కవిత రాజనర్సయ్య మాజీ సర్పంచ్ చల్ల సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పలువురు గ్రామస్తులు, అభినందించారు.

## ఖమ్మంలో జాతీయ పతాకం ఆవిష్కరించిన ఇమాం బాయ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 39 వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ ఇమాం బాయ్ ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా ఇమాం మాట్లాడుతూ భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు విధ్య ఉద్యోగాలలో సమాన అవకాశాలు కల్పించే విదంగా బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించారని



ప్రపంచంలో అత్యంత గొప్ప రాజ్యాంగం మనదని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పాల్గోన్నారు.

## కూరెళ్ల విఠలాచార్య కి సన్మానం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



యదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన కూరెళ్ళ విఠలాచార్య కి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించిన సందర్భంగా వెల్లంకి గ్రామ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి విఠలాచార్య ని వెల్లంకి గ్రామంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దలు,మాజీ సర్పంచ్ పున్న నర్సింహ గారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మల మధు, గుంటోజు మధు చారి,కొంగరి జానయ్య, దేవరకొండ ఉపేంద్ర చారి,వార్డు మెంబర్ కరకంటి నరేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బెటాలియన్ సమస్యలను పరిష్కరిస్తా







## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా, అన్నెపర్తి గ్రామం 12 బెటాలియన్ లో జరిగిన గణతంత్ర వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.బెటాలియన్ పోలీస్ అధికారులు గౌరవవందనం చేసి మంత్రికి స్వాగతం పలికారుఅనంతరం ఉత్తమ పనితీరు కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఉత్కృష్ట సేవా, కఠిన సేవ, ఉత్తమ సేవ పథకాలతో పాటు ప్రశంస పత్రాలను అందించారు.అనంతరం మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. అలుపు లేకుండా, సెలవు లేకుండా ప్రజలకోసం పోలీసులు నిరంతరం రక్షణగా ఉంటారని.. అట్లాంటి పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలు బావుండాలని అన్నారు. నేను ఒక మంత్రిగా కాకుండా ఒక స్నేహితునిగా మీ అందరికి అందుబాటులో ఉంటూ మీకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని తెలిపారు.బెటాలియన్ పరిధిలో ఉన్న రోడ్డు సమస్యల గురించి అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకురాగా.. తక్షణం 70 లక్షల అంచనా కలిగిన పనులను అప్పటికి అప్పుడే మంజూరీ చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాబోయే నెల రోజుల్లో రోడ్డు పనులను పూర్తి చేసి తానే స్వయంగా ప్రారంభిస్తానని ప్రకటించారు. మంత్రిగారి తక్షణ స్పందన పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా అనేకమంది నాయకులకు విన్నవించినా తీరని సమస్యను 10 నిమిషాల్లో పరిష్కారించారని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కామాండెంట్ ఎన్.వి. సత్యశ్రీనివాస్, అడిషనల్ కామాండెంట్ తిరుపతి, చంద్రశేఖర్, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సుపరిపాలన







## రెప రెప లాడిన మువ్వన్నెల పతాక

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

75వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జరుపుకుంటున్న వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, స్వాతంత్ర్య దినోత్సవానికి సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థినీ విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మనందరికి పండుగ రోజు. ప్రపంచంలోనే గొప్ప సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నాం. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన అమరవీరులకు, భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగవేత్తలకు ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి తెలియజేస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నాను.మహాలక్ష్మి పథకం: నూతన ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు మానవీయ పథకాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషం. తెలంగాణ ఆడబిడ్డలను మహా లక్ష్ములను చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించుకున్నాం. ఆర్థిక పురోగతి సాధన లక్ష్యంగా వివిధ పనులకు వెళ్ళే వారికి, విద్యార్థులకు, మధ్య తరగతి మహిళలకు, ట్రాన్స్ జండర్లకు ఈ పథకం ఉపయోగపడుతుంది. పై పెచ్చు ప్రయాణ ఖర్చుల కోసం కుటుంబ సభ్యులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా పోయింది. డిసెంబర్ 9వ తేదీన ప్రారంభించిన ఈ మహాలక్ష్మి పథకంలో ఇప్పటి వరకు 39 లక్షల 77 వేల 469 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ: పేదలకు మెరుగైన వైద్య సేవలు, సదుపాయాల విషయంలో ఏ వ్యక్తి ప్రాణాలు కోల్పోకూడదని, ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పథకాన్ని ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచటం జరిగింది. పేదలందరికీ ఉచితంగా కార్పోరేట్ వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చే ఈ పథకానికి డిసెంబర్, 9వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపిక చేసిన ఆసుపత్రులలో తక్షణమే వైద్య సేవలు అమలులోకి వచ్చాయి. జిల్లాలో గడచిన ఏడాదికాలంలో 32 వేల 325 మందికి శస్త్ర చికిత్సలు అందించగా ఇందుకుగాను 63 కోట్ల 34 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.ప్రజాపాలన: ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్ళి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ఆరు గ్యారంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా 6 గ్యారంటీలలో భాగమైన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందరమ్మ ఇల్లు మరియు చేయుత పథకాల అమలు కొరకు 5 లక్షల 27 వేల 492 దరఖాస్తులను స్వీకరించి ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగింది. వ్యవసాయ శాఖ: జిల్లాలో రైతులకు పంట పెట్టుబడి సహాయం క్రింద 2023-24 యాసంగి సీజన్ లో 3 లక్షల 12 వేల 688 మంది రైతులకు 172 కోట్ల 41 లక్షల రూపాయలు పంటపెట్టుబడిగా పంపిణీ చేయనైనది.సాగునీటి పారుదల శాఖ: జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా ఒక లక్షా 46 వేల ఎకరాలకు, ప్రాజెక్ట్ హెచ్ ఎల్ సి మరియు ఎల్ ఎల్ సి కాలువల ద్వారా 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాము. ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించడానికి నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నవి. ఫ్లోరైడ్ బారి నుండి ప్రజలను రక్షించడం కొరకు చేపట్టిన డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు పురోగతిలో ఉన్నవి. ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తి అయిన పిదప 200 గ్రామాలకు త్రాగు నీరు 14 మండలాలకు 3 లక్షల 61 వేల ఎకరాలకు సాగునీరు కల్పించబడుతుంది.వైద్య మరియు ఆరోగ్య శాఖ: జిల్లా కేంద్రంలో 275 కోట్ల రూపాయలతో కొత్త మెడికల్ కాలేజీ ఏర్పాటుకు భవన నిర్మాణం మంజూరు అయింది మరియు పనులు పురోగతిలో ఉన్నవి.23 కోట్ల 75 లక్షల రూపాయలతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నల్లగొండ నందు 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ మంజూరై పనులు మొదలు కానున్నవి.నక్రేకల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏరియా ఆసుపత్రిగా ఉన్నతీకరణకు 32 కోట్ల రూపాయలు మంజూరై పనులు జరుగుచున్నవి.100 పడకల ఏరియా ఆసుపత్రి మిర్యాలగూడను 200 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరణకై 14 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు కాబడి పనులు జరుగుచున్నవి.30 పడకల సి.హెచ్.సి. హాలియ ఏర్పాటుకై 5 కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరై పనులు పురోగతిలో ఉన్నవి.విద్యుత్: జిల్లాలో 2 లక్షల 29 వేల 838 మంది వ్యవసాయ వినియోగదారులు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ది పొందుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 8 వేల 235, 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 6 వేల 439 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. 30 కోట్ల 18 లక్షల రూపాయలతో 15 విద్యుత్ ఉప కేంద్రముల నిర్మాణ పనులు వివిధ దశలలో పురోగతిలో ఉన్నవి. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు: దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద 34 వేల 500 కోట్ల రూపాయలతో 4 వేల మెగా వాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో థర్మల్ పవర్ ప్లాంటు నిర్మాణ పనులు 2024 డిసెంబర్ నాటికి మొత్తం ఐదు యూనిట్లు పూర్తి చేయడానికి పనులు శరవేగంగా జరుగుచున్నవి. మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమం: జిల్లాలో అనాథ బాలికలకు కొత్త బాలసదన్ భవన నిర్మాణమునకు ఒక కోటి 34 లక్షల రూపాయలు కేటాయించబడినది.వయో వృద్ధుల వసతి గృహము కొరకు కొత్త భవన నిర్మాణమునకు 50 లక్షల రూపాయలు కేటాయించబడినది.

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ**

2023-24 ఆర్థిక సంవత్సరంలో 130 కోట్ల 64 లక్షల



రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల 63 వేల మంది కూలీలకు 59 లక్షల 88 వేల పని దినాల ఉపాధి కల్పించడం జరిగినది మరియు 22 కోట్ల రూపాయలతో గ్రామ పంచాయితీలలో రోడ్లు మరియు మురికి కాలువలు మంజూరు చేయడం జరిగింది ఆసరా పింఛన్ల పథకంలో వృద్ధాప్య, వితంతు, కల్లుగీత, బీడీ, ఒంటరి మహిళలు మరియు చేనేత కార్మికులకు జిల్లాలో 2 లక్షల 10 వేల 611 మంది లబ్దిదారులకు 53 కోట్ల 73 లక్షల 43 వేల రూపాయలు పింఛన్లు ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుంది. జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయబడే %హీూజ% స్కిల్ సెంటర్ ద్వారా 2 వేల మంది నిరుద్యోగ యువతీ యువతకు ఉపాధి కల్పించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. మహిళా స్వయం సహాయక సంఘాలు మరియు ట్రాన్స్ జెండర్ల సాధికారత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందించడం జరుగుతుంది.

**రోడ్లు మరియు భవనాలు:**

ప్లాన్ నిధుల ద్వారా నల్లగొండ నుండి ముషంపల్లి- కన్నెకల్ (వయా) ధర్మాపురం వరకు 99 కోట్ల 80 లక్షల రూపాయలతో సింగల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చుటకు నిధులు మంజూరు చేయబడినవి.
జిల్లాలో రోడ్లు, బ్రిడ్జిలు, %దీు% రెనువల్స్, రోడ్ల విస్తరణ మొదలైన పనులకు గాను 292 కోట్ల 71 లక్షల రూపాయలతో పనులు చేపట్టబడుచున్నవి మరియు 32 కోట్ల 65 లక్షల రూపాయలతో దేవరకొండ మరియు నిడమనూరులో కోర్టు భవనాలు, జడ్జి రెసిడెన్షియల్ క్వార్టర్స్, నల్లగొండలో ఆర్%డ%బి గెస్ట్ హౌజ్, ఆర్%డ%బి ఆఫీస్ మరియు మిర్యాలగూడలో ఇండోర్ స్టేడియం మొదలైన పనులు జరుగుచున్నవి. పంచాయితీరాజ్ ఇంజనీరింగ్: పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణము, బ్రిడ్జి పనులు, భవనాల నిర్మాణము, రోడ్ల మరమ్మత్తులు ఇతర పనులకు గాను జిల్లాకు 783 కోట్ల 89 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 8 వేల 352 పనులు మంజూరు అయినాయి. ఇప్పటి వరకు 7 వేల 247 పనులు పూర్తి అయినవి. మిగిలిన పనులు పురోగతిలో కలవు. పురపాలక సంఘాలు: జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో రహదారులు, జంక్షన్లు, ఆర్చ్ లు, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, సమీకృత శాఖాహార మరియు మాంసాహార మార్కెట్లు, రైతు బజార్, వైకుంఠధామాలు, వైకుంఠ రథాలు, భూగర్భ మురికి కాలువలకు, మంచినీటి సరఫరా కొరకు వివిధ పథకాల ద్వారా నల్లగొండ మున్సిపాలిటీలో 533 కోట్ల 6 లక్షలు, మిర్యాలగూడ మున్సిపాలిటీలో 101 కోట్ల 77 లక్షలు, దేవరకొండ మున్సిపాలిటీలో 56 కోట్ల 20 లక్షలు, చిట్యాల మున్సిపాలిటీలో 19 కోట్లు, నందికొండ మున్సిపాలిటీ 28 కోట్ల 85 లక్షలు, నక్రేకల్ మున్సిపాలిటీలో 31 కోట్ల 75 లక్షలు, హాలియా మున్సిపాలిటీలో 33 కోట్ల 77 లక్షలు, చండూరు మున్సిపాలిటీలో 52 కోట్ల 41 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నది.వసతి గృహాలు: ఈ విద్యా సంవత్సరంలో 61 షెడ్యూల్డు కులముల వసతి గృహాలలో 3518 మంది, 42 గిరిజన వసతి గృహాలలో 8932 మంది, 46 వెనుకబడిన తరగతుల వసతి గృహాలలో 4899 మంది విద్యార్థినీ విద్యార్థులకు వసతి కల్పించనైనది.ఉపకార వేతనములు: ఈ విద్యా సంవత్సరంలో 7608 షెడ్యూల్డు కులముల విద్యార్థులకు 14 కోట్ల 65 లక్షలు, 2056 గిరిజన విద్యార్థులకు 7 కోట్ల 35 లక్షలు, 21766 వెనుకబడిన తరగతుల విద్యార్థులకు 17 కోట్ల 50 లక్షలు, 2228 మంది మైనారిటీ విద్యార్థులకు 4 కోట్ల 5 లక్షల రూపాయలు ఉపకారవేతనములు చెల్లించడం జరిగింది.గురుకుల విద్యాలయాలు: ఈ విద్యా సంవత్సరంలో 12 %బాజ% గురుకుల విద్యాలయాలలో 7 వేల మంది విద్యార్థినీ విద్యార్థులు, 13 ఎస్టీ గురుకుల విద్యాలయాలలో 7 వేల 920 మంది, 15 %దీజ% గురుకుల విద్యాలయాలలో 9 వేల మంది, 6 మైనార్టీ గురుకుల విద్యాలయాలలో 536 మంది విద్యానభ్యసిస్తున్నారు.జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధికి నిర్మాణాత్మక రీతిలో సహకారం, సూచనలు అందజేయుచున్న గౌరవ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , గౌరవ రోడ్లు %డ% భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి , గౌరవ శాసన మండలి సభ్యులు, గౌరవ శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు అందరికీ ఈ సంధర్భంగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.జిల్లా ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి గారికి, శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నల్లగొండకి, వివిధ శాఖల జిల్లా ఉద్యోగులకు, బ్యాంకర్లకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి జిల్లా ప్రజలను చైతన్యపరుస్తున్న మీడియా ప్రతినిధులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 27 జనవరి 2024 పేజీలు : 8


## టిడిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



వార్త 8లో

## బాధిత కుటుంబానికి 51 వేల ఆర్థిక సాయం అందజేత.



**తెలకపల్లి, జనవరి 26 (అక్షిత)**

నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి ఎంపీడివో కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యానికి గురై ఆకస్మాత్తుగా మరణించిన యండి జాఫర్ కుటుంబ సభ్యులను తోటి ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు గురువారం పరామర్శించడం జరిగింది. అనంతరం మండల పంచాయతీ అధికారి మరియు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు కంప్యూటర్ ఆపరేటర్లు అందరూ కలిసి 51,000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పరమేశ్వర్ రెడ్డి, నజీర్, ఈశ్వర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు ప్రేమను చాటుదాం

### వెంకటాద్రిపాలెం కేశవనగర్ కాలనీలో హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చి నూతన మందిర ప్రతిష్ట



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలోని వెంకటాద్రిపాలెం గ్రామం కేశవనగర్ కాలనీలో గల హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చి నూతన మందిర ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. అదేవిధంగా చర్చి 8వ వార్షికోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు ఉజ్జీవ సభలను నిర్వహించారు. స్థానిక పాస్టర్ వి.ఐజక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ హైదరాబాద్ కమిటీ ప్రెసిడెంట్ సిఎస్. మూర్తి, సత్తెనపల్లి, నల్లగొండ, హైదరాబాద్ చర్చిల పాస్టర్లు కె.సత్యం, పీఆర్.డేవిడ్, కె.మధుసూదన్ రావ్ లతో పాటు వివిధ ..మిగతా 2లో

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు



వార్త 8లో

## జిల్లా విద్యుత్ శాఖ ఉత్తమ లైన్ మెన్ గా నానంచర్ల నర్సింహ్మా

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యుత్ శాఖ లో భువనగిరి రూరల్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న నానంచర్ల నర్సింహ్మా జిల్లా ఉత్తమ లైన్ మెన్ గా ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ ప్రభుత్వ కళాశాల పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగే చేతుల మీదుగా శుక్రవారం నాడు ఉత్తమ అవార్డును అందుకున్నారు. నర్సింహ్మా కి అవార్డు దక్కడం పట్ల విద్యుత్ కార్యాలయం ఉద్యోగ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.



## ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి



వార్త 8లో

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న తహసిల్దార్ విశాలాక్షి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో తహసిల్దార్ విశాలాక్షికి గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనగామ కలెక్టర్ శివలింగయ్య చేతుల మీదుగా బెస్ట్ అవార్డు అందుకున్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ విశేష సేవలు అందించి, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఎంతో కృషి చేశారని, మండల ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, మండల రైతులు, విద్యార్థి సంఘాల నాయకులు, మండల ప్రజలు, తహసిల్దార్ విశాలాక్షి కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.



## శెట్టిపాలెం ప్రగతికి రూ.6.5 లక్షలు

### వసంత, ఆదిత్య రైస్ ఇండస్ట్రీస్ చేయూత సంతోష్ రెడ్డి, కరుణాకర్ లను సత్కరించిన సర్పంచ్ పద్మ సుధాకర్ రెడ్డి

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం ప్రగతికి వసంత, ఆదిత్య రైస్ ఇండస్ట్రీస్ రూ.6.5 లక్షల విరాళమందించి చేయూతగా నిలిచారు. శెట్టిపాలెంలో రహదారులు, మురుగు కాల్వలు,తాగునీరు తదితర మౌళిక సదుపాయాల కల్పనకు...మిగతా 2లో



## పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



వార్త 8లో

# క్రీస్తు ప్రేమను చాటుదాం









(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాలలో క్రీస్తు సేవలో ఉన్న పాస్టర్లు, స్థానిక సంఘస్తులు, వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ సి.ఎస్.మూర్తి వాక్య సందేశాన్ని అందించారు. ప్రపంచానికి ప్రేమను పంచిన క్రీస్తు సేవలో ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ దయ గుణాలతో జీవించాలని చెప్పారు. వెంకటాద్రిపాలెం గ్రామ సర్పంచ్ బైరెడ్డి అశోక్ రెడ్డి, వార్డ్ సభ్యులు చిన్నం రమేష్ బాబు, బిఆరెస్ నాయకులు ఆకుమర్తి వెంకన్న, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# శెట్టిపాలెం ప్రగతికి రూ.6.5 లక్షలు





(మొదటి పేజీ తరువాయి)

గాను శెట్టిపాలెం పంచాయతీ పరిధిలోని రైస్ ఇండస్ట్రీస్ అధినేతలు అండగా నిలిచారు. వసంత రైస్ ఇండస్ట్రీస్ అధినేత, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు ఘంటా సంతోష్ రెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఆదిత్య రైస్ ఇండస్ట్రీస్ అధినేత పబ్బతి కరుణాకర్ లు రూ.6.5 లక్షల విరాళాన్ని సర్పంచ్ మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డిలకు అందజేశారు. అందును పురస్కరించుకుని 75 వ గణ తంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సంతోష్ రెడ్డి, కరుణాకర్ లకు శాలువాలు కప్పి మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ప్రగతికి రైస్ ఇండస్ట్రీస్ చేయూత అభినంద నీయమన్నారు. గ్రామంలోని మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ఈ విరాళం దోహదపడుతుందన్నారు. పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలిపేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేశామన్నారు. పంచాయతీ నిధులకు తోడు రైస్ ఇండస్ట్రీస్ అధినేతల చేయూత పంచాయతీ మరింత ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. ఆనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపిటిసి మజ్జిగపు సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ పల్లా వీరయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్,గ్రామ కార్యదర్శి దివ్య నాగిరెడ్డి ఉప సర్పంచ్ కట్టా మట్టమ్మ, వార్డ్ నెంబర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్దే లక్ష్యంగా అహర్నిశలు కృషి ... జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

75 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ పరియేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా %్రా% రాహుల్ హెగ్డే,అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, ఏ. వెంకట్ రెడ్డి లతో కలసి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా పోలీస్ వందనం స్వీకరించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 75వ, గణతంత్ర దినోత్సవ వేడుకకు విచ్చేసిన ప్రజా







ప్రతినిధులకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, ఉద్యోగులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి మరియు జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.ఎందరో త్యాగ ధనుల పోరాట ఫలితంగా 1947 ఆగష్టు 15 న బ్రిటిష్ పాలన నుంచి విముక్తమై భారత దేశం స్వతంత్ర దేశంగా ఏర్పడింది. కాని భారతదేశ పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి భారత ప్రభుత్వానికి రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగింది.దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అద్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి దాదాపు రెండు సంవత్సరాల పాటు 308 మంది సభ్యులు విపులంగా చర్చించి, సవరణలు చేసి భారత రాజ్యాంగాన్ని అతి పెద్ద ప్రజాస్వామ్య రాజాన్ని రూపొందించడం జరిగింది.భారత స్వాతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన 'భారత జాతీయ కాంగ్రెస్" 1930 లో "పూర్ణ స్వరాజ్య" కోసం ప్రకటన చేసి జనవరి 26 తేదీకి ఉన్న ప్రాముఖ్యం తోటి ఆ తేదీ నుండి భారత రాజ్యాంగం అమలు లోకి తీసుక రావలెనని నిచ్చయించనైనది. ఆ నాటి నుండి అనగా జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం - 1935 6???.భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ఈ రోజు నుండి భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందటం జరిగింది. ప్రజలందరికి ప్రాథమిక హక్కులు కల్పించడం జరిగింది. అలాగే ప్రతి పౌరుడు దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కల్పించడం జరిగింది.వీటన్నింటకీ గుర్తుగా రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు మనం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాము. ప్రతీ పౌరుడు హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడా లని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన అందరికి అందించటం, అభివృద్దే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని అన్నారు.

# రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించాలి

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

నల్గొండ జిల్లా మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అమ్మ ఒడి యువజన సంఘం అధ్యక్షులు చిట్యాల లాజర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ ప్రపంచ రాజ్యాంగాలను వడబోసి గొప్ప లిఖిత భారత రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు సాధనగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలకు బహుమతులు ప్రధానం చేసి స్కూల్ టీచర్స్ నీ సన్మాని చడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ప్రభాక ర్,వార్డ్ సభ్యులు ఉపాధ్యాయలు అమ్మ ఒడి యువజన సంఘం సభ్యులు విజయ్,క్రాంతి, సందీప్,అశోక్,కిరణ్,యల్లయ్య వేణు సుమంత్ పండు చింటు,సుధాకర్,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్వి.జగదీశ్వర్ గౌడ్..




**శేరిలింగంపల్లిఅక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజక వర్గ పరిధిలోని గచ్చి బౌలి. లింగంపల్లి,చందనగర్,మియపూర్,మాదాపూర్,హైదరనగర్,వివేకానంద నగర్,అల్విన్ కాలనీ,కూకట్పల్లి డివిజన్లలో జాతీయ జెండాను ఆవిష్కరించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనంచేశారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని,ప్రతి పౌరుడు దేశ పురోభివృద్ధికి పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం శ్రీ.రేవంత్ రెడ్డి మరియు ఇతర మంత్రుల నాయకత్వంలో ముందుకు సాగుతామని తెలిపారు.అనంతరం అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ శుభదినాన భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహనీయుడిని వారి సేవలను స్మరించుకోవాలన్నారు.

ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. దేశానికే గర్వకారణమైన జనగణమన జాతీయ గీత ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు వివరించడంతో పాటు నేటి తరంలో దేశభక్తిని పెంపొందించాలని ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను,ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు.ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం,మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు.50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు.గాంధీ,నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు.పీవీ నర్సింహ,సోనియమ్మ,మన్మోహన్,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారు.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామని.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# కోదాడలో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**కోదాడ అక్షిత ప్రతినిధి**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరించారు అదేవిధంగా కోదాడ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో, గాంధీ పార్కులో, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయంలో, మండల కార్యాలయంలో, కోదాడ పబ్లిక్ క్లబ్లో పాల్గొని గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు పబ్లిక్ క్లబ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటల పోటీలలో క్యారమ్స్ లో గెలుపొందిన క్లబ్ మెంబర్స్ లో మొదటి బహుమతి పారా సీతయ్య ద్వితీయ బహుమతి పసుపులేటి నాగేశ్వరరావు తృతీయ బహుమతి మేకల వెంకట్రావు లకు బహుమతులు అందజేశారు అదేవిధంగా కోదాడ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొని కార్యక్రమం నిర్వహించారు సంఘం అధ్యక్షులు ఎమ్మెల్యేకు పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అధికారులు ప్రజాప్రతినిధులు శాలువా పూల బొకేలతో ఘనంగా సత్కరించారు అదేవిధంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో న్యాయమూర్తులను సీనియర్ న్యాయవాదులు చింత కుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఎస్ ఆర్ కె మూర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తిని నాగార్జున మేకల వెంకట్రావు వారిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం భవన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కార్యలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించి గెజిటెడ్ అధికారులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. టిజీవో ఖమ్మం జిల్లా ప్రదాన కార్యదర్శి మోదుగు వేలాద్రి ఈ సంధర్భంగా మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని రచించి దిశానిర్దేశం చేసి బీఆర్ అంబేద్కర్ సేవలను కొనియాడారు.ఈ కార్య క్రమంలో టీజీవో ట్రెజరర్ శేషు ప్రసాద్ అసోసియోట్ అధ్యక్షులు జీ రమేష్ వాసిరెడ్డి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు నయీమ్ షాష ఉషారాణి సంజయ్, రామక్రిష్ణ డా.హరీష్ విజయకుమారి శాస్త్రి పుష్పరాజ్ బాలాజీ వెంకటేశ్వర్లు టీ శ్రీనివాసరావు నాగేశ్వరరావు శారద ప్రసన్న కుమార్ సుధారాణి శంకర్ వాసిరెడ్డి క్రిష్ణవేణి మెదలైన వారు పాల్గొన్నారు.



# బచ్చన్నపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను, త్యాగమూర్తులను స్మరిస్తూ సెల్యూట్ చేసే రోజు కూడా ఇదే. అమర వీరుల త్యాగాలను గుర్తుతెచ్చుకుంటూ మన గుండెల్లో నిండిన దేశభక్తిని చాటుతూ, సగర్వంగా మన భరతమాతకు వందనాలు తెలుపుకుందాం అని ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం నూతన ప్రభుత్వం పారదర్శక పాలన అందించడానికి, మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలనేదే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ఇప్పటికే పకడ్బందీగా అమలు చేస్తుంది. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా మిగతా పథకాల్కైన రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, చేయూత పథకాల కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి అర్హుల్కైన వారి నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగింది.మహిళలకు మహాలక్ష్మి పథకం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది. మహిళా సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రంలోని ఎక్కడినుంచిఎక్కడికైనాఆర్.టీ.సీ.బస్సుల్లో జీరో టికెట్ ఆధారంగా ఉచితంగా ప్రయాణించేందుకు 2023 డిసెంబర్ 9న మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించడం జరిగింది అని, మిగితా సంక్షేమ పథకాలు త్వరలోనే అమలు జరుగుతాయని అన్నారు.ఈసందర్భంగాఎంపీటీసీలు పుష్ప బాలకిషన్ గౌడ్, రాధ ఎల్లయ్య,మండల అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి,జిల్లా సీనియర్ నాయకులు జిల్లెలసిద్దారెడ్డి ,మహిళా అధ్యక్షురాలు వేణు వందన, ఉపాధ్యక్షులు దాచేపల్లి రాజయ్య ,మైపాల్ రెడ్డి, కోశాధికారి దేవరకొండ రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, పట్టణ ఉపాధ్యక్షుడు అల్వాల రమేష్ , మండల పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మాచారి, జంగిటి విద్యనాథ్ నూకల బాల్రెడ్డి, వడ్డేపల్లి వెంకటరెడ్డి, వార్డు నెంబర్లు గోలిబుచ్చిరాజు,తమ్మడిమహేందర్,దిడిగా రమేష్, అవధూత శ్రీనివాస్, పెద్ద చిట్టి మోహన్ రెడ్డి, పెద్దింటి యాదగిరి పెద్దిటి శ్రీను అట్ల నర్సిరెడ్డి, రామకృష్ణ, బుస్సాన్ బాలరాజు, కూరెళ్ళ వెంకటరెడ్డి, చిలుముల సుధాకర్ రెడ్డి ,రామ్మోహన్ రెడ్డి కొండ రాము, అంజయ్య పైసా బిక్షపతి, బావులపల్లి పెంటయ్య, కొత్తపల్లి కిరణ్, కొత్తపల్లి రాజమౌళి, కంఠం కరుణాకర్, బండరి మల్లయ్య, నర్రా కరుణాకర్ ఎల్లారెడ్డి, పెనుపల్లి వెంకన్న, బుర్ర సత్తయ్య, నీల మల్లేశం, మీనలాపురం సిద్దులు,నిల మల్లేశం, కుమ్మరి సత్తయ్య, లక్కర్సు వెంకటేష్, అల్వాల బిక్షపతి, గంధమల్ల జంపయ్య ,సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లి లో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామ శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశీయ సంస్థలోనే కాకుండా విదేశాలలో అన్నిచోట్ల ప్రతి కంపెనీ లో భారతీయులు ఉన్నారని కొత్త కొత్త ఇన్నోవేషన్స్ ని కనిపెట్టి తద్వారా భారత దేశ ప్రతిష్టను ఇనుమడింప చేయాలని ప్రతి విద్యార్థి దాని కోసం కష్టపడి ఆలోచనాశక్తిని పదును పెట్టి కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాలని అభిలషించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వారి కోర్సుకి సంబంధించిన ప్రాజెక్టును పరిశీలించారు. కళాశాలకు విశిష్ట అతిథిగా విచ్చేసిన బి.సతీష్ కుమార్ టెక్ మహీంద్రా హైదరాబాద్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థి క్యాంపస్ ప్లేస్మెంట్ కొరకు అవసరమైన కమ్యూనికేషన్స్ స్కిల్స్ ప్రజెంటేషన్స్ స్కిల్స్ టెక్నికల్ స్కిల్స్ మరియు హెచ్ఆర్ రౌండ్ ప్రాముఖ్యతను వివరిస్తూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొంతమంది ఫ్యాకల్టీ, విద్యార్థిని మరియు విద్యార్థులు గణతంత్ర




దినోత్సవం సందర్భంగా తమ ఆలోచనలను పంచుకున్నారు. ఈ సందర్భంగా డిప్లొమా బోర్డులో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కిరణ్ అభినందనలు తెలియజేస్తూ కళాశాల నందు బోర్డులో టాప్ వచ్చిన బి వివేక్ కుమార్ (ఇ.ఇ.ఇ) పి.స్పందన (సి.ఎస్.ఇ)డి.రమ్య (సివిల్) విద్యార్థిని విద్యార్థులకు బంగారు పతకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి కళాశాల ఎకడమిక్ ఇంచార్జ్ రవిచంద్ర, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ ప్రవీణ్ వివిధ విభాగాల అధిపతులు ప్రభాకర్ పులయ్య రవికుమార్ రమ్యశ్రీ కళాశాల సిబ్బంది ప్రసన్న సోమశేఖర్ విద్యాసాగర్ స్వప్న రంగమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించి కాలనీ ప్రజలు దేశ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భేరి రామచంద్ర యాదవ్ జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బ్రిటిష్ వారు విసిరిన సవాల్ ను అధిగమించి మన చట్టం మనమే రాసుకున్న రోజు, మన హక్కులను మనమే రాసుకున్న రోజు, మన పరిపాలనను మనమే చేసుకున్న రోజు, రాజ్యాంగం అమలు పరిచిన రోజు అని అన్నారు. మన రాజ్యాంగాన్ని దివంగత



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల వ్యవధిలో పటిష్టంగా నిర్మించారు. రాజ్యాంగబద్ధంగా ప్రతి పౌరుడు మన రాజ్యాంగంపై అవగాహన కలిగి తన నడవడికను కొనసాగించాలని అన్నారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి సమాన విలువ ఉన్నప్పుడే మనం రాసుకున్న రాజ్యాంగానికి విలువ ఉంటుందని అన్నారు కార్యక్రమంలో కె నరసింహ యాదవ్, ప్రభాకర్ చారి, అశోక్ గౌడ్, అన్నదొర, ఉపాధ్యక్షులు రాయుడు, అధ్యక్షులు ఎండి కమ్మర్ పాష, యువజన విభాగం అధ్యక్షుడు బేరి శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్, రాములు నాయక్, సాగర్ శర్మ, రామకృష్ణ, బాలరాజ్ నాయక్, నరేష్ నాయక్, సురేష్ నాయక్, కుమార్ నాయక్, సాయి చందు పైల్వాన్, భేరీ సోమిని యాదవ్, మరియు కాలనీ పెద్దలు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు గణతంత్ర దినోత్సవం అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు క్రీడా బహుమతుల శాశ్వత దాత నాగమల్ల కృష్ణమూర్తి

చేర్యాల,జనవరి 26 అక్షిత ప్రతినిధి: 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేర్యాల మండలం ఆకునూరు గ్రామ ప్రాథమిక పాఠశాలల్లో గణతంత్ర వేడుకల్లో భాగంగా విద్యార్థులకు క్రీడా బహుమతులను నాగమల్ల కృష్ణమూర్తి అందజేసినారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చీపురు రేఖ, పాఠశాల హెచ్ఎం సులోచన మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులకు కీర్తిశేషులు అయిన నాగమల్ల వజ్రమ్మ- జగనాదం వారి జ్ఞాపకార్థం గా,వారి కుమారుడు నాగమల్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా విద్యార్థులకు క్రీడా బహుమతులను అందజేయడంలో కృష్ణమూర్తి శాశ్వత దాతగా నిలిచారని అన్నారు. కావున కృష్ణమూర్తికి పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బి పద్మ, ఎంపీటీసీ టి సుధారాణి, విద్యా కమిటీ చైర్మన్ కె శశిధర్, రిటైర్డ్ టీచర్ టీవీ నారాయణ మరియు నాగమల్ల సాయికుమార్, చీపురు మల్లేశం, బోయిన బాలయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వెల్జాల్ లో 75 వ గణతంత్ర దినోత్సవం

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ అనంతరం అంబేద్కర్ వివేకానంద విగ్రహాల వద్ద ,మరియు గ్రామంలోని అంగన్వాడీ , రైతువేదిక , వెటర్నరీ హాస్పిటల్,బీ.సి హాస్టల్, మరియు పాఠశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి,ఉప్ప సర్పంచ్ అజిజ్,ఎంపీటీసీ అంబాజి, సింగల్ విండో వైస్ చైర్మన్ కున రవి,వార్డు సభ్యులు యాదయ్య, విజయ్ కుమార్,శ్రీను,శ్రీరామ్, పెంటయ్య గౌడ్,కో ఆప్షన్ బుచ్చయ్య ,కార్యదర్శి శరత్ కుమార్,నాయకులు మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య, నరేందర్ గౌడ్,వెంకట్ రెడ్డి,విష్ణువర్ధన్ పాల్గొన్నారు.



# ప్రజలకు75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

75వ గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజు కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాకు కాలనీ వాసులు ఏర్పాటు చేసిన జాతీయ త్రివర్ణ పతాకాన్ని, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ తో కలసి, ఎగురవేసి గౌరవ వందనం చేసిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ . ఈ 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా స్థానిక నాయకులు, మహిళా నాయకులు, ప్రజలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానిక పలు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనటం జరిగింది.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

### భారత రాజ్యాంగ నిజప్రతిని అవిస్కరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు

**అక్షిత న్యూస్ మాడుగులపల్లి:**

మండలంలోని పలు మండల కార్యాలయాల్లో, గ్రామపంచాయతీ భవనాల ముందు జాతీయ జెండాను ఎగరవేసిన అధికారులు ప్రజా ప్రతినిధులు అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశానికి 1947 వ,సంవత్సరంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటికి దేసప్రజలందరి అభ్యున్నతి కోసం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం జనవరి 26 1949 వ, సంవత్సరంలో అమలులోకి రావడం జరిగింది. రాజ్యాంగంలో దేశములోని ప్రజలందరకి సమాన హక్కులు కల్పించడం జరిగిందని అన్నారు. భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగ నిర్మించుకోవడానికి, పౌరులందరికీసాంఘిక,ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని





ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చుడానికి వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో తాసిల్దార్ జమురుద్దీన్, డిప్యూటీ తాసిల్దార్ కోటేశ్వరి, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, ఎంపీపీ పోకల శ్రీవిద్య రాజు, జడ్పీటిసి పుల్లెంల సైదులు, కొత్తగూడెం సర్పంచ్ సింగం శివ, చెరువుపల్లి సర్పంచ్ బొర్రాజు సైదమ్మ సైదులు ,దాచారం సర్పంచ్ బెల్లి సాలమ్మ శీను, మాడుగులపల్లి ఉపసర్పంచ్ చల్లా సైదిరెడ్డి, మాడుగుల పల్లి వార్డ్ మెంబర్ పుల్లెంల రాణి ఏడుకొండలు, ఆర్ ఐ లు అత్తర్ అలీ , రేణుక, రవికుమార్, నిజాముద్దీన్, శ్రీనివాస్ రెడ్డి,రమణి,రాము, పలు గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

# రంగనాయక సాగర్ కాలువలకు నీటి ఫ్లోను పెంచాలని కోరిన రైతులు..

చిన్నకోడూరు జనవరి 25 అక్షిత న్యూస్ :



సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో రంగనాయక సాగర్ నుండి కాలువలకు నీటిని విడుదల చేసిన మంత్రి కొండ సురేఖ గారు అయితే ఇరిగేషన్ అధికారులు నీటి లభ్యతను తక్కువగా విడుదల చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. నీటి ఫ్లోను పెంచాలని చిన్నకోడూరు మండలంలోని ఆయా గ్రామాల రైతులు చిన్నకోడూరు ,మచాపూర్, సలేంద్రి ,మెట్టుపల్లి చౌడారం, మేడిపల్లి, ఎల్లమ్మ జాలు, ఇబ్రహీంనగర్ తదితర గ్రామాల రైతులు ఈరోజు మెట్టు బండల దగ్గరలో ఉన్నటువంటి ఇరిగేషన్ ఆఫీస్ దగ్గరకు వెళ్ళారు .తమ గోడును విన్నవించుకోవాలనుకున్నారు. కాని అధికారులు అక్కడ అందుబాటులో లేక వారందరూ కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సకాలంలో నీటి విడుదలను కొంతమేర పెంచాలని ఈ సందర్భంగా కోరారు. తమ పొలాలన్నీ ఎండిపోతున్నాయని కాల్వల పైనే ఆధారమని వారు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా మేడి కృష్ణ



నకిరేకల్ అక్షిత ప్రతినిధి



రామన్నపేట మండలం బోగారం గ్రామంలో 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షునిగా మేడి కృష్ణ ఉపాధ్యక్షుడిగా మేడి స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నామీద నమ్మకముతో నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నేను భవిష్యత్తులో సంఘ అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మేడి యాదయ్య మాజీ ఎంపీటీసీ మేడి రామలింగం మేడి నరసింహ మేడి కిరణ్ మల్లేశం మేడి లింగస్వామి చింతల మల్లేశం చింతల శ్రీనివాస్ చింతల స్వామి మేడి నరసింహ మేడి ఆంజనేయులు మేలు శ్రీరాములు మేడి రవీందర్ మేడి మేడి సుమన్ మేడి లచ్చయ్య ఆంజనేయులు మేడి సాయిబాబా ఏర్పుల కృష్ణ మేడి మచ్చ గిరి మేడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ కులస్తుల నూతన సంఘం ఎన్నిక



చేర్యాల,జనవరి 26 అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని మాదిగ కుల పెద్దల సమక్షంలో శుక్రవారం మాదిగ కుల సంఘం ఎన్నిక నిర్వహించడం జరిగింది.ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా కొక్కొండ యాదగిరి, ఉపాధ్యక్షులు లింగంపల్లి బాబు, ప్రధాన కార్యదర్శి దుబ్బాక మధు, కోశాధికారి కొక్కొండ నరేష్, మరియు సలహాదారులు లేగల బాల్ నర్సయ్య, దుబ్బాక బుచ్చయ్య, లింగంపపల్లి విద్యాసాగర్, కొక్కొండ రవీందర్ లను ఎన్ను కోవడం జరిగింది. అనంతరం నూతన సంఘం అధ్యక్షులు కొక్కొండ యాదగిరి, మాజీ అధ్యక్షులు లింగంపల్లి గౌరయ్యలను ఘనంగా సన్మానించిన చేర్యాల మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గూడూరు బాలరాజు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు రవీందర్, నర్సింలు, వినోద్, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫైర్ సిబ్బంది కి అవార్డు అందజేత

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన లవణం నరేందర్ కి డిసిపి రవిచంద్ర చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిడిప్యూటీ కలెక్టర్ ఏ భాస్కర్ పలువురు ప్రముఖులు నరేందర్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. జిల్లా ఫైర్ అధికారి పి జయ కృష్ణఏ డి ఎఫ్ ఓ వి అశోక్ పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ పనులను పరిశీలించిన మాజీ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

నంగునూరు, అక్షిత ప్రతినిధి:



నంగునూరు మండలం నర్మెట లో నిర్మాణం జరుగుతున్నటువంటి ఆయిల్ ఫామ్ పనులను మాజీమంత్రి హరీష్ రావు ఈరోజు ఆయిల్ ఫామ్ ను సందర్శించారు. పనుల ఎక్కడి వరకు వచ్చాయని తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్దుల్ అజిత్ ఉప సర్పంచ్ గందమల్ల కుమార్ మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి పి ఎ సి ఏస్.చైర్మన్ కోల రమేష్ గౌడ్ మండల నాయకులు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయానికి చిహ్నం పద్మ విభూషణ్ చిరంజీవి.మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జయ కుమార్ గుప్తా.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:



చిన్నతనం నుంచి కష్టపడితే ఎంత పెద్ద విజయాన్నైనా అలవోకగా సాధించగలమని పద్మ విభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి నిరూపిస్తూ విజయానికి చిహ్నంగా కోట్లాదిమందికి ఆదర్శంగా నిలిచారని జగద్గిరిగుట్ట మెగా బ్రదర్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్లకొండ జయ కుమార్ గుప్తా అన్నారు. సినీ రంగంతో పాటుగా సమాజంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం చిరంజీవిని పద్మ విభూషణ్ అవార్డుకు ఎంపిక చేసి సత్కరించడం అభిమానులు అందరకి పండుగ దినమన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అన్న పదానికి చిరంజీవి నిలువెత్తు నిదర్శనం అని నిరూపించారు. రానున్న రోజుల్లో సినీ రంగంతో పాటుగా సేవా రంగంలో మరిన్ని అవార్డులను రివార్డులను సొంతం చేసుకోవాలని ఆకాంక్షిస్తూ పద్మ విభూషణ్ పొందిన చిరంజీవికి ఈ సందర్భంగా జయ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దీనబంధు కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కూకట్ పల్లి,అక్షిత ప్రతినిధి:

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను కాలనీ సభ్యులు గుండ్లకొండ బాలు, ఎల్లం నాయుడు, ఎండి ఇబ్రహీం, ఎం శ్రీనివాస్, శ్రీహరి, గిరి, చిన్నస్వామి, కాలనీవాసులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ దీనబంధు కాలనీ ప్రజలకు, నాయకులకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం జనవరి 26 1950 లో అమలులోకి వచ్చిందని, దేశానికి స్వాతంత్రం వచ్చిననాటికి స్వంత రాజ్యాంగం లేదని డా బీఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో కమిటీ వేసి రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దీనిబంధు కాలనీ నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలి : పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన స్వాతంత్య సమర యోధులను స్మరించుకుంటూ దేశాన్ని కాపాడుకుంటూ అభివృద్ధి పధంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు . శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బస్తీలోని రోడ్ నెంబర్ 01 తదితర ప్రాంతాల్లో, పలు స్థానిక పాఠశాలల్లో ఏర్పటు చేసిన జాతీయ పతాకాలను చంద్రారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించి ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అంతకముందు పలువురు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ప్రతి ఒక్కరు సమరయోధుల అడుగుజాడల్లో నడుస్తూ దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని పాఠశాలల్లోని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన వివిధ పాఠశాలల్లో నిర్వాహకులు పలువురు విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రధానం చేసి అభినందించారు. విద్యార్థులతో కలిసి మార్చ్ డ్రిల్ లో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో బస్తి వెల్ఫేర్ , ఆలయ కమిటీ సభ్యులు రామ క్రిష్ణా రెడ్డి గడ్డం రాజేశ్వర్ రెడ్డి ధర్మా రావు దొడ్ల రామ్ రెడ్డి కిరెణ్ పద్మశాలి కనక రెడ్డి సాంబ శివుడు గజేందర్ రెడ్డి గడ్డం లక్ష్మీ నారాయణ పద్మశాలి డాకూరి తిరుపతి రెడ్డి కే యాదగిరి ప్లంబర్ యాదగిరి వీరన్న సురేష్,సత్యనారాయణ, చిట్టి బాబు,కర్ల తిరుపతి రెడ్డి,గడ్డం నర్సింహారెడ్డి యన్ గోవర్ధన్ రెడ్డి కే. మధుసుధన్ రెడ్డి పి.శంకర్ రెడ్డి కనకయ్య శేకర్ రెడ్డి హన్మంత్ రెడ్డి తడకల రాజి రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి ,రాము ఆర్ట్స్ రాము గౌడ్, మహేష్ గౌడ్,చంద్రయ్య,గోపాల్, మల్లా రెడ్డి,హన్మంత్ రావు,కిరన్ పద్మశాలి,శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**వరంగల్, అక్షిత బ్యూరో:**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనరేట్ పరిపాలన భవన ప్రాంగణంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ జాతీయ జెండాను ఎగురవేసారు. జాతీయ గీతం అలపించిన అనంతరం పోలీస్ కమిషనర్ సాయుధ పోలీసుల గౌరవవందనాన్ని స్వీకరించిన అనంతరం అధికారులు, సిబ్బంది, చిన్నారులకు మిఠాయిలను అందజేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు సేవా, ఉత్కృష్ట పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పతకాలను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమములో డిసిపిలు దాసరి మురళీధర్, అబ్దుల్‌బారీ, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగ్, అదనపు డిసిపిలు రాగ్యానాయక్,సంజీవ్‌తో పాటు కమిషనరేట్ కార్యాలయములో విధులు నిర్వహిస్తున్న ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్, పరిపాలన సిబ్బంది పాల్గోన్నారు.

# హనుమాన్ నగర్ లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు. ఎం.విఠల్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



75వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కూకట్ పల్లి డివిజన్ హనుమాన్ నగర్ కమిటీ హాల్ లో ఏర్పాటు చేసిన జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన ఎం.విఠల్. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టి.నర్సింలు,ఏక్ నాథ్ దన్వే,రాములు,టైల్స్ శ్రీనివాస్,బాలు యాదవ్,కాసిం యాదవ్, ఎర్రన్న,వెంకటయ్య,సోపాన్ రావు,పరమేష్ గౌడ్,రామ్ రెడ్డి,మల్లికార్జున్,వెంకట్ యాదవ్, నరసింహ చారి,విఠల్,శంకర్ సింగ్, మహిళలు ఎం.లలిత,రాజేశ్వరి, సేహనాజ్,యువకులు, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

# క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగానే 1950 జనవరి 26న పూర్తి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా భారతదేశం మొత్తం వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం హర్షణీయమని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయం వద్ద శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన ఫలితంగానే అనేక వర్గాలు ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థ ద్వారా ఫలాలను పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ ప్రధాన సలహాదారులు గండూరి శంకర్, కర్నాటి సురేందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, సింగిరికొండ రవీందర్, ప్రధాన కార్యదర్శి యలగందుల సుదర్శన్, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్, శింగిరి కొండ ప్రదీప్ కుమార్, సహాయ కార్యదర్శి దూలం నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత రాజ్యాంగం అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ఎందరో స్వతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే భారతదేశస్వాతంత్రం**

**సూర్యాపేట జిల్లా బి ఆర్.స్. పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బి. ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు. ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్**

**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

ప్రపంచ దేశాలన్నీ తిరిగి ప్రపంచానికి ఆదర్శంగా భారత రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దే అని. రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బి. ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతు ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల తమ ప్రాణాలని త్యాగం చేసి భారతదేశానికి స్వతంత్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు నేడు దేశ ప్రజలు అనుభవిస్తున్న హక్కులన్నీ వారి పోరాట ఫలితం అన్నారు. ఆ మహానుభావుల ఆశయాలను ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు అందించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో బి. ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్ పర్సన్ పేరుమల్ల అన్నపూర్ణమ్మ. ఉప్పల ఆనంద్ బి ఆర్ఎస్ పట్టణ కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్. బండ రాజా. కోడిసైదులు యాదవ్. కక్కిరేణినాగయ్య. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 75 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోనిబి.యన్.రెడ్డి నగర్ ఫేస్ బాలాజీ నగర్సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాలవైదేహి నగర్శ్రీ పురం కాలనీ పివిఆర్ కాలనీగాయత్రి నగర్ ఫేస్ 2 సౌభాగ్యనగర్శ్రీనివాస కాలనీపద్మావతి కాలనీ జక్కిడి నగర్బాలాజీ నగర్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంతోమంది పోరాట వీరుల త్యాగఫలమే మన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చిందన్నారు మరియు బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందిన మనం... మనకంటూ సొంత రాజ్యాంగాన్ని నిర్మించుకున్నాం. ఆ రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే 'భారత గణతంత్ర దినోత్సవం'. మొదటిసారి ఈ రిపబ్లిక్ డే ను 1950 జనవరి 26న నిర్వహించారు. అప్పటినుంచి ప్రతి ఏడాది వైభవంగా ఈ



దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# 75 వ గణతంత్ర వేడుకల లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మప్రసన్న రామ్మోహన్ గౌడ్



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

భారత 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగ బిఎన్ రెడ్డి డివిజన్ లొ ఎస్. కే.డి నగర్ చౌరస్తా ,ఆటో యూనియన్ ,సాహెబ్ నగర్ బతుకమ్మ కుంట ,ఆర్యభట్ట పాఠశాల ,మెడికల్ %చ% హెల్త్ కాలని ఫేస్ 2 ,భాగ్యలత ఆటొ యూనియన్ ల అద్వర్యం లొ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించరు .ఈ వేడుకలకు ముఖ్యతిదిగా బిఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మిప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు .ఈ కార్యక్రమం లొ ఆర్యబట్ట పాఠశాల ప్రిన్సిపల్ మాధురి దేవి ,ముద్దగౌని బాస్కర్ గౌడ్ ,ముద్దగౌని నారాయణదాసు గౌడ్ ,ఖాన్ , ముద్దగౌని చంద్రకాంత్ గౌడ్ ,చిరుమర్తి శేకర్, పరందా జాగ్మోహన్ , కొంగరి మహేష్ ,పద్మ నాయి ,శ్రీనివాస గౌడ్ , శేఖర్ ఆనంద్ , ప్రసాద్ ,సత్యనారయణ , సునీత ,వరలక్ష్మి ,యాదయ్య ,జంగయ్య , సత్య ,వాణి తదితరులు పాల్గొన్నారు .

# ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారత రాజ్యాంగం అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

ప్రపంచ దేశాలన్నీ తిరిగి ప్రపంచానికి ఆదర్శంగా భారత రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దే అని సూర్యాపేట డివిజన్ తాపీ పనివాళ్ల సంఘం అధ్యక్షులు కుర్ర నరసయ్య యాదవ్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం డివిజన్ తాపీ పనివారల సంఘం భవనంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించి మాట్లాడారు. ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. నేడు దేశ ప్రజలు అనుభవిస్తున్న హక్కులు, స్వేచ్ఛ వాయువులు వారి పోరాట ఫలితమే అన్నారు. మహానుభావుల ఆశయాలను ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ తాపీ పనివారల సంఘం గౌరవ అధ్యక్షులు పగిళ్ల నరసింహ, గౌరవ సలహాదారు గన్న జానకి రాములు, అధ్యక్షులు కుర్ర నర్సయ్య యాదవ్, ఉపాధ్యక్షులు ఇరుగు దిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి కోటా శ్రవణ్, సహాయ కార్యదర్శి పిడమర్తి మధు, కోశాధికారి బిక్షం, పంచాయతీ కమిటీ చైర్మన్ మామిడి గౌరయ్య, ఆర్గనైజర్స్ కిషన్ రావు, జోగం శ్రీను, కన్వీనర్ బండ్ల రవి, మాజీ అధ్యక్షులు మద్దేబోయిన లింగయ్య, మల్లెల నర్సిరెడ్డి, కుంచాల కొండయ్య, గోనే నాగయ్య, నామ సైదులు, జానీ పాష, వల్దాస్ శ్రీను తదితరులు ఉన్నారు.



# నేలకొండపల్లిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై బొల్లగాని సతీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సబ్ ట్రెజరీ కార్యలయంలో నేలకొండపల్లి ఎస్టీవో యన్ వి కృష్ణారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డిఈఈ మన్మధరావు మండల వ్యవసాయాధికారిణీ డి అరుణ వివిద కార్యాలా యల సిబ్బంది తదితురులు పాల్గోన్నారు. నేలకొండపల్లి వ్యవసాయ శాఖ కార్యలయంలో మండల వ్యవసాయది, కారిణీ దేశబోయిన అరుణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎఈవో ధుర్గా భవాని తదితురులు పాల్గోన్నారు.నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయితీలో పంచాయితీ కార్యధర్శి ఎం దేవెం దర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయపూడి నవీన్ ఎంపిటీసీలు బొడ్డు బోందయ్య శీలం వెంకటలక్ష్మీ వార్డు సభ్యులు తదితురులు పాల్గోన్నారు.

# జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ హెగ్డే చేతుల మీదుగా అవార్డు అందుకున్న కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్, ఏఎస్ఐ వీరాచారి హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్ గౌడ్ లు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పని చేస్తున్న పోతులూరి వీరాచారి హెడ్ కానిస్టేబుల్ మండవ హుస్సేన్ గౌడ్ ఉత్తమ సేవా పోలీస్ పథకాన్ని అందుకున్నారు. శుక్రవారం జిల్లా



కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఎస్పీ రాహుల్ హెగ్డే చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.కాగా హుస్సేన్ గౌడ్ ఉమ్మడి జిల్లా పోలీసు అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలను కోదాడ డిఎస్పి ప్రకాష్ కోదాడ డివిజన్ సిఐలు, ఎస్సైలు, ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లు హెూంగార్డు అభినందించారు.



# ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కేంద్ర బిజెపి కార్పొరేటు మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూను కావాలని ఫిబ్రవరి 16 దేశవ్యాప్త కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ నుంచిలి లిఎంజమ్ సెంటర్ వరకు 200 మోటార్ సైకిల్ తోని ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ఎ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్. ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు పుల్ల రమేష్ .ఏ ఐ సి టి యు జిల్లా కార్యదర్శి నర్ర ప్రతాప్ గార్ల నాయకత్వన ఈ ర్యాలీ కొనసాగింది ఈ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా కార్మిక వర్గ రైతాంగ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు హామీనిచ్చారు నేడు భారతదేశవ్యాప్తంగా ఉద్యోగ కల్పన గోరంగాలి లిపడిపోయింది అన్నారు నిరుద్యోగము రోజురోజుకు గరిష్ట సాయికి చేరిపోయిందని ప్రభుత్వాన్ని ఎదవ చేశారు ఈ పదేళ్ల కాలంలో కార్తీక వర్గానికి నిజ వేతనాలు 20% తగ్గిపోయినటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను కుళ్లు గుత్తగా పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తూ కార్మిక చట్టాలను యాజమాన్లకు అనుకూలంగా తిరగ తోడుతూ కార్మిక వర్గం పొట్టలు కొట్టేవిధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు ఈ పదేళ్ల కాలంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నింటిస్తూ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచిలిసామాన్య మానవులకు అందుబా టులో లేకుండా చేసిందని అన్నారు రామాలయం పేరుతోనే ప్రజల మధ్యన కార్మికుల మధ్యన మతవిద్వేషాలు రెచ్చగొడుతూ అక్షింతల పేరుతోనే ప్రజల మూడును మళ్లించి ప్రజా పోరాటాలు చేయకుండా మళ్లీ ఎన్నికలలో గెలవాలని బిజెపి నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తుందన్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున దేశవ్యాప్త కార్మిక వర్గం రైతాంగం 2024 ఫిబ్రవరి 16వ తారీఖున సార్వత్రిక సమ్మెను గ్రామీణ బందును జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఆరెల్లి కృష్ణ .ఎండి కాసిం జ్ఞానేంద్రరావు .నున్న అప్పారావు సుంచు జగదీశ్వర్ . గున్నాల ప్రభాకర్ ఉపేందర్ దామెర కృష్ణ ప్రకాష్ పాశం రవి మాలి ప్రభాకర్ రాజు రవి తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లు (గడ్డిఅన్నారం ,కొత్తపేట, హస్తినపురం,చంపాపేట) నందు జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గౌరవ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్లు ,ఉద్యమకారులు,సీనియర్ నాయకులు ,డివిజన్ల అధ్యక్షులు, చైర్మన్లు, ధర్మకర్తలు, పలు విభాగాల మాజీ నాయకులు, పలు విభాగాల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా లింగంపల్లి డివిజన్, మియాపూర్ డివిజన్,



మాదాపూర్ డివిజన్, కొండాపూర్ డివిజన్,హైదర్ నగర్ డివిజన్, హఫీజ్ పేట్ ,కూకట్ పల్లి డివిజన్లలోని పలు ప్రాంతాలలో జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ కంటేస్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మనం ఇప్పటికీ అమలు చేస్తున్నాము అంటే ఆయన ఎంతో శ్రమించి పటిష్టంగా ప్రణాళికా బద్ధంగా రూపొందించారని కొనియాడారు, ఎన్నో పోరాటాలు ,ఎంతో మంది త్యాగమూర్తుల వీరోచిత పోరాట పటిమతో బ్రిటిష్ వారి పాలన నుండి భారతదేశానికి విముక్తి లభించిందని ఆ స్వతంత్ర పోరాటంలో పోరాడిన మహానుభావులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కంటేస్టడ్ కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు డివిజన్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ నల్లగొండ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు కొల్లు నర్సయ్య జాతీయ జెండా ఆవిష్కరణ చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఓరిగంటి ప్రభాకర్. పట్టణ పార్టీ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి గణతంత్ర వేడుకల గురించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు సాతులూరు గురవయ్య చిలుకూరు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ సైదులు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు అమరావతి శ్రీనివాసరావు చింతల కొండలు గౌని శ్రీనివాస్ గౌడ్ కోదాటి గురవయ్య ఉల్లెందుల శ్రీనివాస్ గద్దె మురళి. దుర్గారావు మొలుగు తిరుమలరావు వేమూరి విద్యాసాగర్ సుల్తాన్ అచ్చయ్య. చాప గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## -జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు ప్రగతిపై ఆయన సందేశం ఇచ్చారు. పాఠశాలల విద్యార్థులచే చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ శాఖలలో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, వనజీవి రామయ్యలను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. అభివృద్ధి పథకాల అమలుపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ స్త్రీ–శిశు సంక్షేమ శాఖ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఎస్సి ఎస్టీ బిసి మైనారిటీ శాఖలచే శకటాల ప్రదర్శనను ఆహుతులు ఆసక్తిగా తిలకించారు. ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ వ్యవసాయ శాఖ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ విద్యా శాఖ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అటవీ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ నీటిపారుదల పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఎస్సి ఎస్టీ బిసి, మైనారిటీ సంక్షేమ గురుకులాలు పౌరసరఫరాల శాఖ నీటిపారుదల పశు సంవర్ధక శాఖ మత్స్య శాఖ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ లు తమ శాఖల కార్యకలాపాలను ప్రదర్శిస్తూ స్టాళ్లు ఏర్పాటుచేయగా కలెక్టర్ అతిథులు సందర్శించారు. గణతంత్ర వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బిఎస్ జగ్జీవన్ కుమార్ న్యాయమూర్తులు పోలీస్ కమీషనర్ సునీల్ దత్ జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ నగర మేయర్ పునుకొల్లు నీరజ అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్ డి మధుసూదన్ నాయక్ మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్ శిక్షణా ఐపీఎస్ మౌనిక జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల నుండి మీడియాకు అందని ఆహ్వానం

## షాద్ నగర్ లో ప్రభుత్వ అధికారుల వింత ప్రవర్తన

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

ప్రతి ఏటా జరుపుకునే స్వాతంత్ర, గణతంత్ర వేడుకలకు అనాది నుండి ప్రభుత్వ శాఖల నుండి మీడియాకు ఆహ్వానాలు లేదా సమాచారం అందేది. గత రెండేళ్లుగా అధికారులు మీడియాకు సమాచారాన్ని విస్మరిస్తున్నారు. షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రమైన పట్టణంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఉన్నారు. ప్రతి కార్యాలయం నుండి మీడియాకు తప్పనిసరిగా సమాచారం ఉండేది. ఈ సందర్భంగా గణతంత్ర వేడుకలలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం మున్సిపాలిటీ కార్యాలయం మార్కెట్ కమిటీ శాఖల ఇంకా ఇతర ప్రభుత్వ శాఖల నుండి ఏ అధికారి మొత్తం మీడియాకు సమాచారం ఇవ్వలేదు. కేవలం ఎమ్మెల్యే కార్యాలయం నుండి షెడ్యూల్ సమాచారం మాత్రమే ఉంది. ఇతర ప్రభుత్వ శాఖల నుండి ఎవరికి సమాచారం లేదు. ఈ వ్యవహారంపై జర్నలిస్టు యూనియన్లకు అతీతంగా మీడియా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమ వద్ద సమాచార వనరులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోకుండా మీడియాకు సమాచారం ఇవ్వకపోవడం వెనుక అర్థం ఏమిటో తెలియదు. దీనిపై ఎమ్మెల్యే శంకర్ కు మీడియా ప్రతినిధులు ఫిర్యాదు చేయబోతున్నారు.

